Regd. No. H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 22-10-76

నిర్మల్
రబ్బరు బెల్టులు
ఎల్లప్పుడూ వాడండి.
—డీలరు—
సాధు నారాయణరావు
అండ్ కంపెనీ
నెల్లూరు. ఫోన్ : 829

సర్వోదయ

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 43

A Home
When you are away
From your house
Homely Meals
Decent Rooms
Best service are our specialities
Don't Miss to stay at-
HOTEL
NAVAYUGA
Phone : 76164
1, Bishop Avenue Road
MADRAS - 600004

జలప్రళయంలో సూళూరు పేటకు కోటిరూపాయలునష్టం

★ సూళ్లూరుపేట టవున్‌లోనే 5 గురి దుర్మరణం
★ 5 వేల ఇండ్లు నేలమట్టం!
★ 32 చెరువులు తెగిపోయాయి

హాహాకారాలు,ఆర్తనాదాలు!

కర్మో కాలమో – అని వాపోయాము పోయినవారం. ఈవారం వరదో ఉప్పెనో అని గుండెలు బాదుకోవలసి వచ్చింది! దినుకులేదే అని దినుకు మంటుండిన రైతులు, ఇరవైనాలుగు గంటల్లో అనావృష్టి అతివృష్టిగా మారిపోగా, వెల్లువలో కొట్టుకుపోవలె అయిపోయారు! 15 తేది రాత్రి మొదలయిన వర్షం 18 తేది మధ్యాహ్నందాకా ఊరూవాడా ముంచి, ముప్పుతెచ్చింది. ఏకఖండధారగా వుండిన ఆ వర్షంవల్ల తిల్లా ఎంతగా నష్టపోయిందో ఇప్పుడిప్పుడే అంచనా వేయలేము.

ముఖ్యంగా సూళూరుపేటలో జలప్రళయమే! తాలూకా మొత్తం వీభత్సం పాలయిపోయింది. నష్టం కోటిరూపాయలదాకా వుండగలదని అంచనా వేస్తున్నారు. అదీ గుడ్డిలెక్కే! తాలూకా మొత్తమ్మీద 32 చెరువులు తెగిపోయాయని తేలింది. అసలింతదాకా దాల్లాగ్రామాలకువెళ్ళి వరి స్థితిని అవగాహన చేసుకునే అవకాశమే లేదు. సూళూరుపేట టౌన్లో ఐదుమంది ప్రాణాలు కోల్పోయారు. తాలూకాలో ఇంకా పూర్తి లెక్కలు అందలేదుకాని, మరొక ఐదారుమందిదాకా చనిపోయివుండవచ్చు నంటున్నారు. నాలుగైదువేల ఇళ్ళు కూలిపోయాయి.

15 తేది ఉదయంనుంది మబ్బు మసగా వుండింది. రాత్రి ఒకమోస్తరు వర్షం పడడం హర్షదాయకమే అయింది 16 తేది ఉదయంనుంది ఎడాతెరిపి లేకుండా దంచి కొరిసింది. ఉండుండి ముందపోతగా కురిసింది. రోజంతా తల బయటపెట్టడానికైనా లేనట్టుండింది. 17 తేది ఉదయం కాస్త తెరిపి యిచ్చి, మధ్యాహ్నం మళ్ళీ మళ్ళు కొన్నది. ఆ వాన వాన మర్నాడు పొయం కాలం దాకా విడుదల లేకుండా కురిసింది. బంగాళాఖాతంలో లేదిన వాయుగుండం నెల్లూరుజిల్లా ప్రజల గుండెల్లో అగ్ని గుండమేఅయింది!

నెల్లూరునుంచి గూడూరుకు రాకపోక లేవు; గూడూరునుంచి నాయుడుపేటకు పోవడానికిలేదు. ఇటు కోట, వాకాడుకు గాని, అటు వెంకటగిరికిగాని రాకపోకలు లేవు; వాయుడుపేటనుంచి సూళూరుపేట చేరడానికిలేదు. అన్ని బండ్ అయిపోయాయి. ఎక్కడి ప్రాణాలు అక్కడ ద్వీపాలమాదిరి వుండిపోయాయి. గూడూరువద్ద ఒకదిన్న రైల్వేట్రాక్‌లోద్దు కొట్టుకపోయింది. టిలివద్ద రోడ్డు తెగింది. పొలిరెడ్డిపాళెం సమీపంలో ఒక కల్వర్టుగల వొదవున రైల్వేట్రాక్ రోడ్డు ఆధ్రసు లేకుండా పోయింది. రైల్వే రాకపోకలకుకూడా అంత

—కొనవ 6 వ పేజీ

అశేష నెల్లూరు సినీ ప్రేక్షక ప్రజానీకానికి దీపావళి శుభాకాంక్షలందిస్తూ

అక్టోబరు 29న నెల్లూరు రంగమహల్‌కు వస్తున్నారు



ఉదయం ఆటతో ప్రారంభం, రోజూ 4 ఆటలు

త్రిమూర్తి ప్రొడక్షన్స్

భలేదొంగలు

(ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: కె. యన్. ఆర్. దాస్
నిర్మాతలు: సాంబశివరావు - బాబ్జి
సంగీతం: సత్యం

కృష్ణ, మంజుల, జయమాలిని, నాగభూషణం, ప్రభాకరరెడ్డి, పద్మనాభం, మోహన్‌బాబు, త్యాగరాజు నటించిన చిత్రం.

నెల్లూరుజిల్లా రిలీజ్

టి. వి. యన్. ఫిలింస్, C/o శేషమహల్, నెల్లూరు.

జమీన్ రైతు

శ్రీ నళ ఆశ్వయుజ బహుళ చతుర్దశి
22-10-1976 శుక్రవారం

సూళ్లూరుపేట క్షోభ

ఇరవైయేళ్ళలో సూళ్ళూరుపేట తాలూకా మరొకసారి అలగండానికి గురిఅయింది; అన్నిరకాల నష్టాలతో క్షోభ చెందింది.

అతివృష్టి, తుఫానుతాకిడి ఒక్క సూళ్లూరుపేట తాలూకాకేకాదు; జిల్లాలోని అన్ని ప్రాంతాలపై వుంటుంది. ఇప్పటి వరిస్థితే తీసుకుంటే, సూళ్ళూరుపేటకంటే కోవూరు తాలూకాలో వర్షం ఎక్కువ. 16 తేది మొదలు 19 తేది వరకు సూళ్ళూరుపేటలో 565 మి. మీ. (షుమారు 23 వదున్ను) అయితే, కోవూరులో 701 మి. మీ. (28 వదున్ను) కురిసింది. సూళ్ళూరుపేటకంటే నెల్లూరు తాలూకాలో కూడా ఎక్కువే. అయినా ఈ తాలూకాలకంటే ఆ తాలూకా ఎక్కువ కష్టనష్టాలకు గురికావడానికి కారణమేమిటా అనేది విచారించి చూడాలి. 1957 వ సంవత్సరంలో సూళ్ళూరుపేట తాలూకాలో జలప్రళయం సంభవించింది. ప్రకృతి విలయతాండవం చేసిన సన్నివేశమది. అప్పుడు వందమందికిపైగా మరణించినట్లు అధికార అంచనా. పశునష్టం వేనవేలు; తెగిన చెరువులు పదులు వందలు. రైల్వేలైనుమీద సీళ్ళు పారాయి; కట్టా చాలాచోట్ల కొట్టుకొనిపోయింది; దివ్యమైన మాగాణిలో యిసుకమేటలు పెట్టాయి. ఈసారి జననష్టం అంతలేదుగాని, తక్కిన అన్ని నష్టాలు "డిటో" అనుకోవచ్చు. అప్పుడు యిప్పుడు ఒకే విధంగా నష్టం జరగడానికి ఒకే కారణం వుండాలి. అదే కాళంగినది చేస్తున్న విలయం!

కాళంగినదికి అంతపొంగు ఎక్కడినుండి వస్తున్నదంటే అసంఖ్యాకంగా చెరువులు తెగి దానిమీదపడడంతో అది పిచ్చెత్తి పొర్లిపడి సర్వనాశనం చేస్తున్నది. రైలుకట్ట ఎప్పుడు తెగినా, ఎప్పుడు దెబ్బతిన్నా ఒకేచోట జరుగుతున్నదంటే, రోడ్డు రాకపోకలకు ఒకేచోట అంతరాయం కలుగుతున్నదంటే కాళంగి వల్లనేనను కోవలసివస్తున్నది. కాళంగి సూళ్ళూరుపేట పట్టణాన్ని వారుసు ఉంటూ పొడుతున్నది; దాని వొడ్డున స్పిన్నింగుమిల్లేకాదు, నివాసగృహాలు కూడా ఎన్నో వెలిశాయి. దీనికి పొర్లుకట్ట వంటిదేమీలేదు. సూళ్ళూరుపేటతాలూకా తరచు జలార్ణవమై, కోలుకోలేనినష్టంతో క్షోభచెందకుండాలంటే, రైలు - రోడ్డు రవాణాకు రోజుల పర్యంతం విఘాతం కలగకుండా వుండాలంటే కాళంగిని అదుపులో పెట్టడమేకాదు, చెరువుకట్టలను బలపరచడం, రైలురోడ్డు వంతెనలను ఎక్కువచేయడం, విశాలం చేయడం వంటి చర్యలకు పూనుకోవడం అవసరం. ఒక్క కాళంగినదేకాదు, యిటువంటి ఉపద్రవాలకు ఆస్కారం కల్గిస్తున్న యితర హేతువులను గూర్చికూడా పరిశీలన జరపడం అవసరం.

అంతర్జాతీయ ప్రాధాన్యం కలిగిన శ్రీహరికోట రాకెట్ కేంద్రంవల్ల సూళ్ళూరుపేట ప్రాముఖ్యమూ యినుమడించింది. ఈ వారం వర్షాలు వెల్లువలకు శ్రీహరికోట బయటప్రపంచంతో సంబంధమే కోల్పోయింది - వైర్లెస్‌మార్గాన తప్ప! శ్రీహరికోటను దృష్టిలో పెట్టుకొనియైనా సూళ్ళూరుపేట తరచు వరదలకు గురికాకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఇంజనీర్లు తదితర అధికార్లలో ఒకసంఘాన్ని నియమించి, సమగ్రంగా పరిశీలన జరిపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

జిల్లాలో మొన్నటి నాలుగురోజుల కుంభవృష్టి నాలుగైదు లక్షలాల యావలకేదని అనుభవజ్ఞులు చెపుతున్నారు. దీనివల్ల అన్ని తాలూకాలలో, ముఖ్యంగా వాన్‌డెల్టాతాలూకాలలో కలిగిన నష్టం అపారంగానే వుంటుంది. అధికార్లు ఈ నష్టాన్ని సరిగా అంచనావేసి ప్రభుత్వానికి నివేదించగలరని ఆశిస్తాము — —



ఇటీవల శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో హోం సైన్సుశాఖ ఆధ్వర్యమున జరిగిన యు. జి. సి. వారి సెమినారును ఎం. పి. శ్రీ జనార్దనరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. 'ప్రి-స్కూల్ చైల్డ్ కేర్' అనే విషయంమీద జరిగిన సెమినార్ యిది. చిత్రంలో ఎడమనుండి: ప్రొఫెసర్ కుమారి పి. ఆర్. రెడ్డి; వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సచ్చిదానందమూర్తి, తిరుపతి రోటరీక్లబ్బు అధ్యక్షుడు, వుపన్యసిస్తున్న జనార్దనరెడ్డి.

ఎరువులకు మిక్కిలి నమ్మకమైన
పేరుగల షా వేలెస్ నుంచి
క్రొత్తది!
స్టార్ బ్రాండ్ యూరియా
46% నత్రజని
చవకైన ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తి చేసేది
స్టార్ బ్రాండ్ యూరియా
46% నత్రజని గలది కాండాన్ని దృఢపరిచి మొక్కలు ఏపుగా పెరిగేందుకు సత్వరంగా ప్రతిదశలోనూ అత్యధిక ఫలితాలనిచ్చేందుకు మీకు సహాయపడుతుంది. ఈ విధంగా పంటలను ఆరోగ్యకరమైన, ఆకుపచ్చని, దృఢమైన మొక్కలను కలిగి వుండేలా అది చేస్తుంది.
అన్నిరకాల భూములను దృష్టిలో పెట్టుకొని ఈ నత్రజని ఎరువు తయారు చేయబడడంవల్ల స్టార్ బ్రాండ్ యూరియా ప్రతి మూటకు ఎక్కువ నత్రజని నత్తువనిచ్చి నిల్వచేయుటకు, ఉపయోగించుటకు, రవాణా చేయుటకు మీకు సహాయపడును.
మళ్లీ మీరు యూరియా కొనేటప్పుడు స్టార్ బ్రాండ్ కావాలని అడగండి.
FERTILISERS STAR BRAND SHAW WALLACE & CO. LTD.
G.S.W. 7 Tel



అన్ని పంటలకూ,
అన్ని రకాల భూములలోని
మొక్కల పెరుగుదలకూ
ఆదర్శ ఆహారం
SHAW WALLACE



(3-వ పేజీ తరువాత)

కలిసి, రాజ్యాధికారాన్ని చేబట్టి, రష్యాతో వైరుధ్యాన్ని తగ్గించుకుంటారని ఒక వృత్తాంతం అందినది. అంతమాత్రాన, అమెరికా తోడేలును బయటికి పంపి, దొడ్డిదోవన రష్యా పులిని లోనికి ప్రవేశింపచేస్తారని అర్థంకాదు-అనికూడా వ్యాఖ్యానం వెల్వడింది.

పరిణామాలను జాగ్రత్తగా కనిపెడదాం. రష్యాలో వ్యాఖ్యానాలు విపరీతంగాలేవు. రష్యాముల వార్తలు సేకరించినా, ఇతరులు స్వీకరించిన వార్తలనే వారు తెలియచేస్తున్నారు. ఈ పంక్తులు వ్రాసేసరకు!

' ' '

లెబనాన్ అగ్గిలోపడి బూడిదఐపోతున్నది. అది కేవలం ముస్లిం-క్రయిస్తవ కలహం అనే హద్దులుదాటి కడిఎడమ అనబడే అనేకశక్తులకు యుద్ధక్షేత్రమైపోయింది. సిరియా జోక్యం పరిస్థితిని విషమింపచేసింది. అరబ్బీరాజ్యాలు రంగప్రవేశం చేయడానికి జంకినవి. వకీ ఆలోచిస్తున్నవి. పాలస్తీనా విమోచన శక్తులు, లెబనాన్‌లోని కొన్ని వామపక్షాలు సంగ్రామంలో నలిగి నాశనమైపోతున్నవి.

అంతర్జాతీయంగా తప్ప, లెబనాన్‌కు పరిష్కారం వచ్చేటట్టులేదు.

నెల్లూరు ఆ. డి. ము. కోర్టులో
I. A. 210/76 O, S. 380/66,
1. లతీఫున్నిసాబేగం వగైరా -వాదులు
1. బస్సెట్టి రామచంద్రయ్య వగైరాలు
-ప్రతివాదులు
3. అహ్మద్‌బాషా, 7. యండి: ఒషీర్ అహ్మద్, 8. యండి. జహీర్ అహ్మద్, 9. గఫార్‌ఫాతిమా, 10 నూతిల్‌ఫాతిమా.

ఈ నెంబరున పిటిషనర్ 3, 7 To 10 ప్రతివాదులమీద ఫైనల్ డిక్రి పిటిషనులో త్రోసివేసినందుకు వాదమీద రెస్టోరు చేసి పైల్‌డిక్రి యివ్వించవలెని పిటిషను దాఖలు చేసినందుకు పై విషయం నోటీసులు సర్వీసు చేసుకుంద్వారా తెలియచేయుటకుగాను 8-11-76 తేదికి వాయిదా వేసియున్నారు. పై తేదిన మీరు కోర్టుకు హాజరయి తమ ఆక్షేపణలు దాఖలు చేసుకోవలయునని మీకు తెలుపడమైనది.

-ఆర్. వి. గోవిందరావు,
వాదుల అడ్వకేటు.

ఆఫ్రికా స్వాతంత్ర్యయోధుల ధైర్యస్థైర్యాలను పెంపుజేసి వచ్చింది మనప్రధాని!

★★ చుండి జగన్నాథం ★★

భారతీయులందరి పక్షాన దక్షిణాది అవిశ్రాంత స్వాతంత్ర్య సమరయోధులకు చెప్పవలసినదంతా మన ప్రధాని చెప్పేశారు. ఈ ప్రోక్కాతం వారి వైర్యస్థయిర్యాలను పెంపుజేస్తుంది. ఒదికాలంలోనే వారి ఆశయం సిద్ధిస్తుంది.

భారత రాజ్యాంగ నిర్మాణానికై 1929-



30 లలో ఒక గుండ్రపుబల్ల సమావేశాన్ని బ్రిటిష్ ప్రభుత్వం లండనులో ఏర్పాటుచేసింది. అందులో మన జాతీయ కాంగ్రెసు పాల్గొనలేదు. 1930 లో సత్యాగ్రహ సమరం జరిపినాము, వందిలయింది. 1931 లో జాతీయ కాంగ్రెస్ నాయకులనదగినవారు రెండవ గుండ్రపుబల్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈలోగా సంధిని బ్రిటిష్ అధికారులు భగ్నం చేశారు. లండనునుండి బొంబాయి వచ్చి ఓడ దిగీ దిగగానే మహత్మగాంధిని అరెస్టు చేశారు. మళ్ళీ 1932 లో తీవ్రమైన శాసనోల్లంఘనోద్యమం జరిగింది. 1935 లో భారత ప్రభుత్వచట్టం ఒకటి సిద్ధమైనది. దాని ప్రకారం పరిపాలించుకోవచ్చిందని భారతీయ స్వరాజ్య వాదులకు చెప్పడమైనది. 1936 లో గవర్నర్ పదవి చలాయించడంలో భారతీయ మంత్రులు ఇచ్చినమాటను తప్పక పాటించవలెనని స్వరాజ్యవాదులు పట్టుదలను అడిగినారు. అందుకు బ్రిటిష్ వారిచ్చిన సమాధానాన్ని అనుసరించుకొని కాంగ్రెసపథంలోకి జాతీయకాంగ్రెస్‌పార్టీ వెళ్ళింది. పరిపాలన సాగింది. ఇంతలో 1939 లో రెండవ ప్రపంచయుద్ధంరాగానే, మనతో నియత్తం లేకుండానే బ్రిటిష్ ప్రభుత్వం మనదేశాన్ని దింపింది. మన జాతీయ కాంగ్రెస్ మంత్రి మండలులన్నీ రాజీనామా యిచ్చినవి. మళ్ళీ సత్యాగ్రహం వచ్చింది వ్యష్టి సత్యాగ్రహం ఆరంభమైనది. పిమ్మట 1942 ఉద్యమం జరిగింది. 1947 లో స్వరాజ్యం వచ్చింది.

ఇంత అలస్యం దక్షిణ ఆఫ్రికాలో జరిగే పీలేదు. అయిదేండ్లలోగా సమస్యలన్నీ తీరిపోవలెను. రెండేండ్ల తర్వాత రొడసియాలో శ్వామవర్ణుల మెజారిటీపాలన వచ్చి, దానిరూపేఖా పేరూ మారిపోతుంది–జింబాబ్వే! నమిబియా, మూడవ ఏటు, దక్షిణాఫ్రికా ధర్మకర్తృత్వం నుంచి విమోచనంపొంది స్వతంత్రసీషయై ఐక్యరాజ్య సమితి సభ్యత్వానికిదరఖాస్తు పెట్టుకుంటుంది. నాల్గనఏటి దక్షిణాఫ్రికాలోని శ్యామవర్ణులు తమపై సర్వాధికారాన్ని చలాయించే శ్వేతముఖ దౌత్యమంత్రాన్ని తొలగదోసుకుంటారు. అమెరికాలోని సిగ్గోలవలె, దక్షిణాఫ్రికా రాజ్యంలోని శ్యామవర్ణులు, కలిమిడివర్ణులు, భారతీయులు, ఇతర ఏషియన్లు (ఆసియాలోని ఇతర సీమలనుండివచ్చి స్థిరపడినవారు) దివక్షణకు గురికావడం అంగీకరించరు. ఈ విధంగా ఈ కార్యక్రమాలన్నీ పూర్తయ్యేటప్పటికి అయిదేండ్లు పడుతుంది.

, , ,

చైనాలోని కల్లోలం అమెరికాకు అందోళన కలిగించడంలేదు. ఆసీమలో పరిపాలనకు ఎవరు వచ్చినా మొత్తం దేశపు శ్రేయస్సు–దీర్ఘకాల ప్రయోజనాల దృష్ట్యా, సంబంధాలు బాగుంటాయని, అందువలన చైనా – అమెరికా సంబంధాలకు ఆటంకం ఏమీ రాదని అమెరికా అధికార్ల అభిప్రాయం.

ఇదిలా వుండగా, మిత్రవాదులు–అర్మీ

—కొరవ 2 వ పేజీలో

కాంగ్రెస్‌మంత్రి ముఖం ఎరుగని దామంచర్ల!

ఉదయగిరి కాలాకా దామంచర్ల, కాకొల్లువారిపల్లె, రామావరం వగైరా గ్రామాలకు యిప్పటికి ఏ కాంగ్రెస్ మంత్రి అడుగుపెట్టలేదని, మార్కెటింగు మంత్రి శ్రీ పి మహేంద్రనాథే ఆ గ్రామం సందర్శించిన మొదటి కాంగ్రెస్ మంత్రి అని శ్రీ అనం సంజీవరెడ్డి 13 తేది దామంచర్ల సభలో వెల్లడించినప్పుడు ఆశ్చర్యం కలిగింది. ముప్పయ్‌మేళ్ళ స్వరాజ్యంలో కాంగ్రెస్ మంత్రులు పొక్కరైనా ఏదోపాత సందర్శంలోనైనా చూడని గ్రామాలున్నాయంటే విచిత్రమేగదా!

పై గ్రామాలు మాజీ ఎం. ఎల్. ఏ., పార్టీ పోయినా తాను దాన్ని వదలని స్వతంత్రపార్టీయుడు శ్రీ ధనెంకుల నరసింహం రాజ్యంలోనివట. ఆయన యెప్పుడూ కాంగ్రెస్ వ్యతిరేకి; కల్లాకపటాలేని దిన్నవయసులో కాంగ్రెస్ అభిమానిగా వుండివాడేమోనని; పాతికేళ్ళ నుండి ఆయన కాంగ్రెస్ విరోధే! ఆ గ్రామాలలో ఆయనకు పలుకుబడి వుండేది; యింకొకరు ప్రవేశించడానికి వీలు లేనంత పట్టువుండేది. అందువల్ల కాంగ్రెస్ వాళ్ళను ఆహ్వానించేవారెవరు? ఆదరించే వారెవరు? పైగా ఆగ్రామ ముఖద్వారంలో గేటొకటి కట్టిపెట్టి వున్నదట. తమ వ్యతిరేకులెవరైనా వచ్చేట్లుంటే దాన్ని బంద్ చేస్తారట. ఎంతవరకు నిజమోకాని, ఇది నరసింహంగారు నిర్మింపజేసిందేనని అంటారు. శత్రుదుర్భేద్యంగావుండిన ధనెంకులగారి ఆ కోటలోకి మొన్న కాంగ్రెస్ సైన్యం ప్రవేశించింది. కాలం వొక రీతిగా వుండదు గదా!

రాజకీయమైన ప్రవేశం కాదిది. పేద బలహీనవర్గాల సంక్షేమానికి జరుగుతున్న మహాయజ్ఞంలో భాగంగా, కాకొల్లువారిపల్లెలో ఏర్పాటు చేయబడిన సహకార వ్యవసాయసంఘ ప్రారంభోత్సవ సందర్భంగా జరిగిన ప్రవేశం. 196 ఎకరాల భూమి 48 మంది హరిజన గిరిజనుల కివ్వబడి సహకార క్షేత్రంగా ఏర్పాటు చేయబడింది. ఆ క్షేత్రంలో 76 వేల రూపాయల ఖర్చుతో 5 బావులు త్రవ్వబడి ఆయిల్ యింజన్లు అమర్చబడ్డాయి. ఈ సహకార క్షేత్రానికి మంత్రి శ్రీ మహేంద్రనాథ్ 13 తేది సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. పేదల కివ్వబడినపొలం సాగులోకి రావడానికి నెల్లూరు జిల్లాలో జరుగుతున్న సహకార వ్యవసాయక్షేత్రాల ఆదర్శాన్ని అన్ని జిల్లాలు అనుసరించాలని మహేంద్రనాథ్ వుద్బోధించారు.

సభలో శ్రీ ఆనం సంజీవరెడ్డి మాట్లాడుతూ బలహీనవర్గాల సంక్షేమానికి ఇరవై సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలులో రాజకీయపార్టీ వర్గవిభేదాలు వుండకూడదన్నారు. ఇంతవరకు ఏ కాంగ్రెస్ మంత్రీ ప్రవేశించని ఈ గ్రామంలో ఈనాడు వుత్సాహవంతమైన స్వాగతం లభించిందంటే, వ్యవసాయంలో చైతన్యం రావడమే కారణమన్నాడు శ్రీ సంజీవరెడ్డి. రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎం. జనార్దనరెడ్డి దాల టోయగాపోయాడు; జనంలోని వుత్సాహం చూడటంపట్టికి ఆయనలోను వుత్సాహం పరవళ్ళుతొక్కినట్లుంది–వుద్రేకంగా, ఆవేశంగా వుపన్యసించాడు. అత్యుయిక పరిస్థితి, ప్రెస్‌సెన్సారు కొనసాగవలసిందేనని శ్రీ జనార్దనరెడ్డి అన్నాడు. సామాన్య ప్రజలకు, సక్రమంగావుండే పత్రికలకు యిది ఏ విధంగానూ నష్టదాయకం కాదన్నాడు. వ్యవసాయం అందిరాగాంధీ కృషికి చేయూత నివ్వవలసిందిగా బలహీనవర్గాలవారికి శ్రీ జనార్దనరెడ్డి విజ్ఞప్తి చేశాడు.

సభాధ్యక్షుడు, కలెక్టరు శ్రీ ఆర్డువరావు మాట్లాడుతూ ఈ సహకార క్షేత్రంలోని హరిజనులు గిరిజనుల ఆదాయాభివృద్ధికి గొర్రెలు, పాడిపశువులకూడా యివ్వబోతున్నామని చెప్పారు. ఎం. పి శ్రీ డి. కామాక్షయ్య, ఎం. ఎల్. ఏ. శ్రీ పి. వెంచురామయ్య ప్రభృతులుకూడా మాట్లాడారు.

జిల్లావార్తలు

ఆ సభావృత్యం ఎంత వుత్సాహవంకంగా వుండిందంటే – తెలుగురాని వుత్తరప్రదేశీయుడైన ఎస్. పి. శ్రీ ద్వివేదీ కూడా తెలుగులో వుపన్యసించేసింది. రక్తం వరవళ్ళుతొక్కుతున్నది అనడానికి బదులు ఆయన రక్తం ప్రవహిస్తున్నది అని అన్నాడట. మొత్తానికి నెల్లూరుజిల్లాలో జరుగుతున్న సహకార సంయుక్త వ్యవసాయ క్షేత్రాల నిర్మాణకృషి మాత్రం అపూర్వమైనది, అనన్యసామాన్యమైనది అని చెప్పాలి!

ఉదయగిరి, కావలిలో
ఇరవై సూత్రాల మంత్రి

★ కూపరిమికుల మిగులభూమి పంపకాలకు త్వరలో ప్రణాళికలు రూపొందుతున్నాయట!

★ జిల్లాలో 20 వేల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చెయ్యాలన్నది ప్రభుత్వ నిర్ణయం. నెల్లూరు, గూడూరు, కావలి, బుచ్చి, వాకాడు, కలిచేడు వగైరా ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహించడానికి వ్యక్తుల్ని పూనుకొన్నది.

★ స్టేట్‌బ్యాంకువారు జిల్లాకో వ్యవసాయ రుణాల రూపేణా అయిదేసి, దిన్నతరహా పరిశ్రమలకు, స్వయంఉపాధి కల్పనాది పథకాలయితేనేమి ఇప్పటికి 5 కోట్ల రూపాయలు వంటిపెట్టారు.

★ కప్పగాళ్ళపల్లి మాజీ సైనికులు 36 మంది పాడిపశువుల కొనుగోలుకుగాను, బిట్రగుంట-ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకువారు తలా రు 800 లు వంటిపెట్టారు. సమాజంలో దగాపడిన తమ్ములనలె జీవిస్తున్న మాజీసైనికులకు బ్యాంకుడుబాల్చి, గౌరవప్రదమైన జీవనావకాశాలను కల్గిస్తున్న రాష్ట్రం మనదొక్కటేనట

★ కోవూరులోని ఆం. ప్ర. పెప్సీ ప్రైల్స్ కార్పొరేషనువారు 13 లక్షల రూపాయల ఖరీదుచేసే మద్రాసు చెక్ చేనేత

—కొరవ 7 పేజీలో

దీపావళి శుభాకాంక్షలు

మెసర్సు గోల్డ్‌ఫీల్డ్స్

6, పాత పోస్టాఫీసురోడ్డు - నెల్లూరు-524 003

ఫోన్: ఆఫీసు: 684. రెసిడెన్స్: 1704

"ఫోర్డు 3600" 47 హా. ప.

"ఎస్కార్టు 335" 35 హా. ప.

2 ఫిస్టన్స్, టర్బోస్ ఇంజిన్ - రైసు స్పెషల్
గంటకు 2.5 లీటర్ల డీజలుతో నడుచును.

"ఎస్కార్టు 3036" 36 హా. ప.

3 ఫిస్టన్స్, టర్బోస్కర్ ఇంజను-వాటర్‌కూల్డ్
గంటకు 3.5 లీటర్లు డీజలుతోనడుచును.

ట్రాక్టర్లు పొందగోరువారికి బ్యాంకుద్వారా లోన్సు వగైరాలు ఏర్పాటుచేయబడును.

మా అభిమాన "రాజ్‌దూత్"
మోటారు సైకిళ్ళు, స్కూటర్లు

జి. టి. ఎస్ (బాబి)

సెలసరి వాయిదాల చెల్లింపు పద్ధతులలో కోరినవెంటనే డెలివరి యివ్వగలము.

— వట్ డీలర్సు —

మెసర్స్ గోల్డ్‌ఫీల్డ్ అండ్ కో.,
ప్రొద్దుటూరు (కడపజిల్లా).

మెసర్స్ శ్రీ గణేష్ ఏజెన్సీస్,
ఆదోని (కర్నూలుజిల్లా).

వింజమూరు గ్రామపంచాయతి

టెండరు నోటీసు

Roc. No. 148/76 Date 12—10—76

30—10—76 తేది సా. 4గంటలకు ఈ దిగువ నుదహరించిన పనులకు వింజమూరు గ్రామపంచాయతి కార్యనిర్వహణాధికారిచే సీల్డు టెండర్లు పిలువబడుచున్నవి. అదేతేది 4 గంటలకు తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	వివరము	ఏస్టిమేటుమొత్తం	ధరావత్తు
1)	వింజమూరునుండి లెక్కలవారిపాళెం వరకు మట్టిరోడ్డు వేయుట–	రూ 5000	రూ 250
2)	యాదాదికాలసి మందిసిబిదావికిమ్ము బొడ్డు మరియు స్టాటుఫారము నిర్మించుట–	రూ 4000	రూ 200

టి. కోటయ్య
కార్యనిర్వహణాధికారి
వింజమూరు గ్రామపంచాయతి



వీరిశెట్టి వెంకటరమణయ్య

(రైతుమిత్రో - నెల్లూరు)

16-10-76 తేది స్వర్గస్థులైనారు

వారి ఉత్తరక్రియలు

28-10-76 తేది గురువారం నెల్లూరు నవాబుపేటలోని మా స్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియకోరుతాము.

వీరిశెట్టి వెంకటసుబ్బయ్య
సోదరుడు
వి. హనుమాయమ్మ
ధర్మపత్ని

వి. హనుమంతరావు
శ్రీనివాసరావు
గోపాలకృష్ణ
సుధాకర్
కుమారులు.

భూమి అమ్మకం

నెల్లూరుటవునుకు దగ్గరగా కోడూరురోడ్డు ప్రముఖ పౌల్ట్రీ ప్రేడర్సు డా. జె. శంకరరావు మరియు శ్రీ పొక్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డిగార్ల కోళ్ళ ఫారములకు అతిసమీపమున కోళ్ళఫారములకు, పట్టుపురుగుల పెంపకమునకు యితర యిండస్ట్రియల్ ఫాక్టరీలకు అనువైనభూమి అమ్మబడును. కొనతలచినవారు యీ క్రిందివారిని సంప్రదించవలసినది.

ఇట్లు

డా॥ జె. శంకరరావు,

నెల్లూరుటౌన్. ఫోన్ నెం. 3.

S. S. C. ప్రైవేటుగ చదువగోరు విద్యార్థులకు అపూర్వ అవకాశము గలదు

14 సంవత్సరములు నిండి, ఏ విద్యార్హతలేని బాలబాలికలు S. S. C. ప్రైవేటుగ చదువు కావకాశము గలదు.

త్వరపడండి! రండి! చేరండి!

యూనివర్సల్ ట్యుటోరియల్స్

రాయాజివీధి - నెల్లూరు.

M. A., B. A., B. Sc, B. Com., Inter, S. S. C.
Matric & B. A., B. Com.
ఎంట్రెన్సు తరగతులకు శిక్షణ యివ్వబడును.

—ప్రిన్సిపాల్.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

స్పీకరు, మంత్రి

స్పీకరు శ్రీ రేణాల దశరథరామరెడ్డి 18 తేది నెల్లూరు వచ్చారు; నిన్న హైదరాబాదు పోయారు. తిరుగా 26 తేది వచ్చి ఆ రోజు కావలితాలూకా సోమవరప్పాడు చెరువు తనిఖీచేస్తారట. ఈ వర్షాలకు ఆ చెరువు తెగింది.

మైనర్ ఇరిగేషన్ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి 20 తేది నెల్లూరు వచ్చి సరాసరి గూడూరు ప్రాంతం పోయారు. ఈరోజు (22 తేది) కావలితాలూకాలో పర్యటిస్తారట.

ప్రమాదకరమైన డ్రయినేజ్ బిలాలు

నెల్లూరు టవునులో మూతలులేని డ్రయినేజ్ 'మ్యాన్‌హోల్స్' ప్రమాదకరంగా వుంటున్నాయి. 18 తేది సాయంకాలం 6-45; కమ్మర కప్పరచీకటి; లైట్లు లేవు; మద్దేదారుపేటలో, నెల్లూరు ఎక్స్‌రే హోంకు ఎదురుగా ఒక రిక్షా వేగంగావచ్చి మూతలేని మేన్‌హోల్ చూచి సడన్‌గా బ్రేక్ వేశాడు; రిక్షాలో చంటిబిడ్డతోవున్న స్త్రీ ఎగిరి క్రిందపడింది; బిడ్డ గోతిలో పడ్డాడు. దారినపోయే పుణ్యాత్ముడెవరో ఆ గోతిలో దూకి బిడ్డను ప్రాణాలతో రక్షించాడు.

టవునులో అక్కడక్కడా మూతలులేని గోతులనేకం వున్నాయి. వాటిలో పడి ఎవరూ చావకముందే రక్షణకల్పించండి!

హైదరాబాదు పెండ్లి

గునుపాటి సామ్రాజ్యాధిపతులలో ఒకరు, మండలీయుడైన నెల్లూరుకుమట్టపు చూపువాడు; చల్లని మాట, సౌజన్య వర్తన, హృదయసౌందర్యం, సందడిలేని నడవడి కల్గిన శ్రీ గునుపాటి శ్రీనివాసులురెడ్డి తనయ శైలజ; చిత్తూరుజిల్లా కలికిరి శ్రీ ఎస్. మదనమోహన్‌రెడ్డి కుమారుడు, అమెరికా విద్యార్థియడు ప్రదీప్ ఎం. ఎస్. (ఇంజనీరింగు)కు 15 తేది హైదరాబాదులో పరిణయమహోత్సవం జరిగింది. ముఖ్యమంత్ర్యాది ముఖ్యులు రెండు మూడు వేలమంది వివాహానికి హాజరయ్యారు

మరణాలు

'రైతుమిత్రో' రమణయ్యగా సుపరిచితుడైన శ్రీ వి. వి. రమణయ్య (68) జాండిస్‌తో 16 తేది అకాలమరణం పాలయ్యాడు. ఆయనకు మధుమేహం వుంది; దాంట్లో జాండిస్ వచ్చేసరికి కోలుకోలేకపోయాడు. రమణయ్యకు నల్గురు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు

నేతైవెళ్ళనాడు విత్తనాల సంస్థపెట్టి రైతులకు సేవచేస్తున్న వ్యక్తి శ్రీ రమణయ్య

, , ,

కోవూరుతాలూకా పోర్లపల్లివాసి, మద్రాసు 'నవయుగ' హోటల్ యజమాని, సహృదయుడు శ్రీ శేషిరెడ్డి వెంకారెడ్డి వృద్ధమాత కామమ్మ (70) 17 తేది కాలధర్మం చెందింది.

పై రెండు కుటుంబాలవారికి మా సానుభూతి.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి	రు 1050-00
,,	(సన్నాలు)	1100-00
దొంగనెంబరు, 2608 —		800 నుండి 850-00

సీటిమట్టం

వరుణదేవుడు వళ్ళు వణవటకొరికినా, పెన్నమ్మ మాత్రం శాంతివహించింది 14 అడుగుల ప్రవాహం వచ్చింది; 21 తేది నెల్లూరు ఆనకట్టమీద 1.5 అ నీరు పారుతున్నది. అంతే!

(5-వ పేజి కొరవ)

తెలియజేశారు; పత్రికా ప్రకటనలు విస్తారాలు విరివిగా యిచ్చారు.

20 తేది గూడూరు సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి, పార్లమెంటుసభ్యులు శ్రీ జనార్దనరెడ్డి, శ్రీ బెజవాడ పాపిరెడ్డి, ఎమ్మెల్సీ శ్రీ ఆనం సంజీవరెడ్డి, కలెక్టరు తదితర అధికారులు పాల్గొన్నారు.

వరదబాధితులకు తలా రు 100 లు 21తేది సాయంత్రానికి యివ్వగలమన్నారు కలెక్టరు. అంతకంటే ఎక్కువ యివ్వడానికి ఆయనకు అధికారంలేదట. కనీసం రు 200 లైనా యివ్వడం అవసరంకదా? చెరువు రిపేర్ల విషయంలో వెంటనే చర్య తీసుకొంటామని మంత్రి వెంకటరెడ్డి అన్నారు. కాళంగినదికి పొర్లుకట్టలు వేయించాలని; రైల్వేలైను 'వెంట్స్' పెద్దవి చేయించాలని; సూళ్ళూరుపేట ఫిర్కాలోని చెరువుల గండ్లు వెంటనే పూడ్పించాలని శ్రీ సంజీవరెడ్డి సూచించారు. ప్రభుత్వమే కాకుండా దాతలు కూడా ఉదారంగా విరాళాలిచ్చి వరద బాధితుల నాదుకోవాలని, గూడూరు తాలూకాలోని చెరువులను వెంటనే మరమ్మత్తు చేయించకపోతే తీవ్ర నష్టం వుండగలదని శ్రీ జనార్దనరెడ్డి అన్నారు. మైకాప్రముఖులు పెద్దమొత్తం యివ్వనున్నారని; ఢిల్లీనుంచికూడా సహాయం సేకరించాలని శ్రీ పాపిరెడ్డి అన్నారు.

, , ,

కావలితాలూకాలో సోమవరప్పాడు, గండికట్ట, రాకమ్మచెరువు, తాళ్ళపాళెం చెరువులు; కొళ్ళదిన్నె - తుమ్మలపెంట, ముంగమూరు సప్లయ్‌ఛానల్స్ తెగాయి. పి డబ్ల్యు. డి. వార్తు డివిజన్లలో తెగిన చెరువులింతేమీలేవు.

, , ,

స్పీకరు శ్రీ రేణాల దశరథరామరెడ్డి, రాష్ట్రకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు - ఎం.ఎల్.సి. శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి నెల్లూరు, కోవూరు తాలూకాలలో వరదకు గురైన ప్రదేశాలు చూచివచ్చారు. ఈరెండు తాలూకాలలో పదివేల ఎకరాల్లో మొలగొలుకుపైరు నష్టమైనదని రామచంద్రారెడ్డిగారి అంచనా.

దశరథ రామరెడ్డిగారు తుపాననష్టాన్ని గూర్చి కలెక్టరుగారితో చర్చించినట్టున్నారు.

నెల్లూరులో నేత్రశిబిరం

నవంబరు 1, 2, 3, 4 తేదులలో నెల్లూరు పెద్దాస్పత్రిలో ఉచిత నేత్ర శిబిరం నిర్వహించబడుతుంది. ఈ శిబిరానికి అన్నతిదే అధ్యక్షా. 1, 2 తేదులలో పరీక్షలు; 3, 4 తేదులలో ఆపరేషన్లు. ఆపరేషన్ రోగులకుమాత్రం ఉచితంగాఆహారం యిస్తారు. పేదసాదకు మంచి అవకాశం. వినియోగించుకోండి!



కోవూరు-మొలకల గోపాలకృష్ణారెడ్డి కుమారుడు భాస్కరరెడ్డి; నర్సేపల్లి-వరిదిరెడ్డి రామచంద్రారెడ్డి కుమార్తె అరుణ వీరివివాహం 8 తేది నెల్లూరులో జరిగింది.

గ్రామ్సు: కామధేను ఫోన్: 1499

నదరన్ సీడ్స్ కార్పొరేషన్

16/609.2 బృందావనం - నెల్లూరు

మావద్ద అత్యధిక దిగుబడినిచ్చు సి. యస్. హెచ్-1 మరియు సి. యస్. హెచ్.-5 హైబ్రిడ్ జొన్నవిత్తనములు క్రొత్త తయారీ గలవు. కావలసిన రైతుసోదరులు పై అడ్రసువద్ద పలయువిత్తనములు పొందగలరు, ఆకర్షణీయమైన కమీషన్ పద్ధతిపై మా సరుకులు అమ్మడానికి ఉత్సాహవంతులైనవారు ఈ క్రింది వారిని సంప్రదించండి.

— ఇట్లు —

మేనేజింగ్ పార్టనర్.

వర్షాలు - వెల్లువలు

(మొదటిపేజి తరువాయి)

రాయం కల్గింది. పోలిరెడ్డిపాళెం వద్ద రైల్వే లైన్ తెగిపోయింది.

సూళ్ళూరుపేటతాలూకాలోని పది చెరువులు కాళంగినదితోపాటు వరదతో సూళ్ళూరుపేట, పరిసరగ్రామాలు జలమయమైపోయాయి. కొత్త పోలీసు స్టేషన్నుంచి పోలిరెడ్డిపాళెం దాకా హైవే తక్కువలో 5 అడుగుల ఎత్తున వెల్లువపారింది. జనం గుప్పెట్లో ప్రాణాలు పెట్టుకుని బెట్టుకొకరు పుట్టకొకరు అయ్యారు. కాళంగి నదికి పొర్లుకట్టలు లేకపోవడం, అటు రైల్వే లైనుకు సరైన 'వెంట్స్' లేకపోవడంతో ఎటుచూచినా నీళ్లు నిల్చిపోయాయి. టౌన్లో నాగరాజపురం, హరిజనపాళెంలో కొంతభాగం, ఇందిరానగర్, క్రైస్తవపాళెం,

చెట్టుమీదనే రెండురోజులు!

సూళ్ళూరుపేట పూర్తిగా జలమయం కాగా, ఒకాయనప్రాణాలుగుప్పెట్లో పెట్టుకొని చెట్టెక్కాడు. గంట, రెండుగంటలూకాదు; రెండురోజుల పాటు అతను చెట్టుమీదనే కాపురం వుండిపోయాడు.

వరద ఉధృతం తగ్గినతర్వాత చెట్టుదిగిన అతన్నిచూస్తే నడిసముద్రంలోనుంచి గట్టుచేరినట్లున్నాడు.

అరుంధతీయపాళెం వగైరా ప్రాంతాల్లోని గుడిసెలు గిడిసెలు నీటిపాలైపోయి, దాదాపు 5 వేల మంది నిరాశ్రయులయ్యారు.

ట్రావెలర్స్‌బంగళాగోడ కూలడంతో, దాని ప్రక్కనే పడుకుని వుండిన ఇద్దరు మగవాళ్ళు అక్కడికక్కడే మరణించారు. మరొక ముగ్గురు మగవాళ్ళు గవళ్ళపాళెంలో చచ్చిపోయారు. పశునష్టం ఎంత వుంటుందో అంచనాకు అందడంలేదు. తాలూకా మొత్తంమీద దాదాపు వెయ్యి పశువులు నష్టమై వుండవచ్చునంటారు. టౌన్లో ఒకా ఆనందకృష్ణయ్య ఎరువుల గోడౌన్లో 70, 80 బస్తాలు నీళ్ళలో కరిగిపోయాయట.

వెలగంపాడు, వాటంబేడు, పాముల మిట్ట, గోపాలరెడ్డిపాళెం, కారికాళ, గ్రద్దగుంట, దావాదిగుంట, మన్నేముత్తూరు, కాదులూరు హరిజనపాళెం, కోటపోలూరు హరిజనవాడ, పులిమేంద్ర, కట్టువకొండు బట్టు, నాదెళ్ళవారికండిగ, గాంధీనగర్, వేటగిరిపాళెం, తల్లంపాడు, [illegible], [illegible] గుంట, వందిపాళెం, బూదూరు వగైరా గ్రామాల్లోని పూరిళ్ళు నామరూపాల్లేకుండా పోయాయని అంటున్నారు. గొల్లమూడి, వెలగలపాడు గ్రామాల్లో 150 ఎకరాల మాగాణిలో మూడ్నాలుగు అడుగుల ఎత్తున ఇసుక మేట పెట్టింది.

తాలూకా మొత్తమ్మీద తెగిన చెరువుల్లో పెద్దవి: మంగలంపాడు, బిరదవాడ, మంగానెల్లూరు, రోసనూరు, పూడేరు, ఏకసిరి, కోటపోలూరు చిన్నగారిచెర్వు, తనయలి-ఇవి యిప్పటికి తెలిసినవి. ఇంకా తెలియవలసినవి, ధృవపడవలసినవి చాలా ఉన్నట్లున్నాయి.

మొత్తానికి సూళ్ళూరుపేట పరిస్థితి మహా భయంకరంగా, హృదయవిదారకంగా వుంది. ఏ వైపు వెళ్ళిచూచినా ఆర్తనాదాలే, హాహాకారాలే! 1957 నాటి జలప్రళయంలోనూ సూళ్ళూరుపేటే దెబ్బతిన్నది; ఇప్పుడూ సూళ్ళూరుపేటే కావగ్రస్తమయింది. ఇది కోలుకోలేని నష్టం!

, , ,

గూడూరు తాలూకాకు కూడా పెద్దదెబ్బే తగిలింది. తొమ్మిది చెరువులు తెగడంతో దాదాపు 10 లక్షల రూపాయలదాకా నష్టమైవుండవచ్చునని ఊహిస్తున్నారు. కోట, వాకాడు, బాలిరెడ్డిపాళెం ప్రాంతాలకు చెప్పరానంత నష్టమే కల్గింది స్వర్ణముఖి పొర్లుకట్ట ఎనిమిదిచోట్ల తెగిందట. వాకాడు బాలిరెడ్డిపాళెం రోడ్లు పూర్తిగా పాడయిపోయాయి. వాకాడు నాలుగు రోజులపాటు బాహ్యప్రపంచంతో సంబంధంలేకుండా గడిపింది. దీర్ఘకాలంలో ఇంత వర్షం కురవడంకాని, రెండురోజులవానకు స్వర్ణముఖి ఇంతగా పొంగడంకాని ఈ ఇరవయ్యేళ్ల ఇవతల జరగలేదని అంటున్నారు. కోట, వాకాడు, ఎరగాటుపల్లి, బుర్రావారిపాళెం, బాలిరెడ్డిపాళెం గ్రామాల్లో ఉజ్జాయింపుగా 500 యిళ్ళు కూలిపోయివుంటాయని అంచనా. చల్లకాల్వ ఉధృతంగా పారిందట; నెల్లూరుపల్లి, అగహారంమధ్య ఐదుగండ్లు పడ్డాయట. చల్లకాల్వమీద కట్టున్న బ్రిడ్జివద్ద స్తంభాలపైన ఐదుగురు కూలీలు చిక్కుకున్నారట. గూడూరు ఫైరాఫీసరు బత్తుల వీరయ్య మనుషులనుదింపి, వాళ్ళను రక్షించాడట. కోట-అల్లంపాడు రోడ్డుకు రెండుచోట్ల పెద్దగండ్లు పడ్డాయి. వంటివాక దొరువు 30 గజాల వెడల్పున తెగి, నీళ్ళులేకుండాపోయింది. గంగనపాళెం, వాలమేడు, కురుగొండ వగైరా గ్రామాలు బాగా నష్టపోయినట్లున్నాయి. చింతవరం, బల్లవోలు, యాళపాళెం, కాటివారిపాళెం గ్రామాలలోని పైరు యింకా నీటిలోనేవున్నదట. మోమిడిప్రాంతం అరటితోట్ల నష్టం అంతగా వున్నట్లులేదు.

వెంకటాచలం చెరువుకు నాలుగుగండ్లు పడ్డాయని, 45 పుట్ల ధాన్యం గంగపాలయిందని ఆ గ్రామరైతులు గోడుగోడు మంటున్నారు.

స్కూలు రికార్డు సాగరోగతి!

సూళ్ళూరుపేటతాలూకా తల్లంపాడులో ఒక టి.వి. హైస్కూలుంది. ఇల్లూ వాకిలీ, దిక్కూదివాణమూలేని స్కూలు అది. రికార్డుమాత్రం ఒక బాడుగ గదిలో భద్రపరచారట. భద్రంగా వుంటుందనుకొన్న రికార్డు యావత్తూ వెల్లువపాలైంది; ఇల్లూ వాకిలీలేనిస్కూలుమాత్రం మిగిలింది.

ఆ రికార్డులో 10 తరగతి విద్యార్థుల సర్టిఫికేట్లుకూడా 'సాగరోగతి' అయ్యాయట!

, , ,

ఇక మిగతా తాలూకాల పరిస్థితి స్పష్టంగా తెలియడంలేదు. చెరువులు తెగిపోవడం ఎక్కువగా వున్నట్లులేదు కానీ, వెల్లువవల్ల పంట నష్టం విపరీతంగానే ఉంటుంది. జిల్లా మొత్తంమీద ఎక్కడైనా స్వాతికార్తెలో నాలుగు దినుసులు పడితే పరిస్థితి కీనారయ్యే స్తేవుంది. చెరువులు ఎప్పుడు తెగుతాయో, కాల్వలెప్పుడు పొర్లుతాయో చెప్పలేనట్లుంది.

నెల్లూరు టౌన్లో రోడ్లుగిడ్లు తమ దివ్యసుందర రూపాలను బయటపడేశాయి; మేకపోతేని పిసికారలమాదిరి తయారయ్యాయి. 17వతేది ఉదయం, వర్షం తగ్గుముఖంలో వున్నప్పుడే ట్రంకురోడ్డులో మోకాటిలోతున నీళ్ళుపారాయి. పెన్న నిండుగా ప్రవహిస్తూంది. పాలిటెక్నిక్ ప్రాంతం చిన్న చెరువుమాదిరి తయారయింది. పడుగుపాడువద్ద మనిషెత్తున నీళ్లుపారాయి. ఒక ఎన్.సి.సి. ఆఫీసరు జీపుతోసహా కొట్టుకపోయాడనే వార్త వినపత్రికలేగాక, ఆకాశవాణికూడా అందించింది; కాని అది నీలివార్త. ఆయన క్షేమంగా వున్నాడు. అనేకుల పూర్తరంగానున్న గుడిసెలు తెప్పతిరునాళ్ళగా తేలాయి. ఆ నిరాశ్రయులందరికీ పాలిటెక్నిక్ భవనాల్లో వసతి కల్గించారు.

నెల్లూరు తాలూకా పేడూరులో 19 తేది ఉదయం ఒక ఇంటిగోడ కూలడంతో, 45 ఏళ్ల స్త్రీ అక్కడికక్కడే మరణించింది. పూడిపర్తి-ఈపూరు మెయిన్‌రావల్ తెగిందట; చెరువుకూడా తెగిపోయిందట. పూడిపర్తి మాగాణి పూర్తిగా జలమయం అయిందట అట్లాంటి గ్రామాలు లెక్కకు మించినన్ని ఉన్నాయి. నెల్లూరుతాలూకాలో 400 యిండ్లు కూలిపోయినట్లు వార్త.

— ఇదీ పరిస్థితి. అవి ఇది సమగ్ర సమాచారంకాదు. రోడ్లు పాకర్యాలులేని అనేక గ్రామాలనుండి సమాచారం అందాల్సివుంది. మాకేకాదు; జిల్లా అధికారులకుకూడా ఇప్పటిదాకా పూర్తి సమాచారం అందుబాటు కాలేదు.

, , ,

తుఫాను బీభత్సంలో తలమునకలుగా వున్న సూళ్ళూరుపేట తాలూకాలో పర్యటించిన మొదటివారు జిల్లాకలెక్టరు శ్రీ సి. అర్జునరావు, ఎస్.పి. శ్రీ ద్వివేది; ఎం. ఎల్. సి. శ్రీ ఆనం సంజీవరెడ్డి. వారు 19 తేది ఉదయం స్పెషల్ రైలు వేయించుకొని పోలిరెడ్డిపాళెందాకావెళ్ళి, అక్కడ్నుంచి కారులో సూళ్ళూరుపేట చేరుకొన్నారు. రోజంతా అక్కడేవుండి, వరదబాధితులకు అన్నివిధాలా సహాయం అందచేయడం, వరదప్రాంతాలను చూడ్డం చేశారు.

గూడూరు, ఓజిలి, పోలిరెడ్డిపాళెంవద్ద రోడ్లను రిపేరు చేయించడంలో కలెక్టరు వెంటనే చర్యతీసుకోవడంవల్ల, ఇటు నెల్లూరు, అటు గూడూరు, సూళ్ళూరుపేటల్లో నిలిచిపోయివుండిన వందలాది వాహనాలుకదలగల్గాయి. సూళ్లూరుపేటలో దాదాపు వెయ్యిమంది నిరాశ్రయులకు తాసిల్దారు శ్రీ సి. హెచ్. సత్యనారాయణ భోజనాలు ఏర్పాటుచేశారు. వారు టి. వ. హైస్కూలు, జూనియర్ కాలేజిల్లో వారు తలదాచుకొన్నారు. కలెక్టరు, ఎస్. పి, సంజీవరెడ్డిగార్ల రాక ఆ నిరాశ్రయులకు ఎంత ఊరట కల్గించిందో చెప్పలేము!

అధికారులను మూడు బ్యాచ్‌లుగా విభజించి, వివిధ ప్రాంతాలు పర్యటించి వచ్చి తనకు పరిస్థితి తెలియజేయవలసిందిగా కలెక్టరు ఆదేశించారు. గూడూరు టి. బి. లో అధికారుల సమావేశం, కలెక్టరు ఆదేశాలు- ఆ దృశ్యం చూస్తుంటే, యుద్ధభూమిలో సేనాధిపతి తన సైన్యాన్ని నడిపినట్లుండింది. కలెక్టరు శ్రద్ధాసక్తులు ఆనందమే కాదు, ఆశ్చర్యాన్ని కల్గించాయి.

సంజీవరెడ్డి 19 తేది ఉదయం నుంచి 20 తేది రాత్రిదాకా రెండుకాళ్ళూ ఒకచోట వుంచకుండా తిరిగాడు; తిరగడంకాదు, పరుగులెత్తాడా అన్నట్లుండింది! ప్రజాప్రాతినిధ్యం అంటే అట్లా వుండాలని అనిపించింది!

— సూళ్ళూరుపేటలో తాసిల్దారు వగైరా ఉద్యోగస్థులేగాక, ఎంగ్‌మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్‌వారుకూడా వరద బాధితులను ఆదుకోవడంలో, రక్షించడంలో ప్రశంసనీయంగా పనిచేశారు.

జనార్ధనరెడ్డి వాకాడుకు పెద్ద ప్రమాదానే తప్పింగలేశారు. స్వర్ణముఖి పొంగి ప్రాణాలే తీసేటటువంటి పరిస్థితులేర్పడ్డాయి; పెద్దనష్టం జరిగివుండేది జనార్ధనరెడ్డి తానులేక యువకులను, ఇతర గ్రామస్థులను తీసుకెళ్ళి, కట్ట పొర్లకుండా చేయించారు. 200 మందిచేత దాదాపు 10 గంటలసేపు విరామంగా పనిచేయించడంవల్ల ఆ ప్రమాదం నివారించబడింది. నిరాశ్రయులకు స్వంతంగా భోజన సదుపాయంకూడా చేశారు. 20 తేది సంజీవరెడ్డి, జనార్దనరెడ్డి వాకాడు పరిసర ప్రాంతాలన్నీ కలయదిరిగారు.

కోటలో శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, శ్రీనివాసులురెడ్డి వరదబాధితులకు భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతాల పరిస్థితిని హైదరాబాదుకు తెలిపేందుకు

—తరువాయి 4 వ పేజీలో



మాజీ 'వెంకటాచలపతి' రామిరెడ్డి దశరథరామిరెడ్డి ఎం.ఎల్.సి.లు ఆనం సంజీవరెడ్డి, గుమ్మడి రామచంద్రారెడ్డిగార్లకు సరితాకంగా సర్వేపల్లి [illegible] టి. బి. లో మంచి విందు ఇచ్చారు. ఆ సందర్భంలో ముందువరుస- జనార్ధనరెడ్డి, సంజీవరెడ్డి, దశరథరామిరెడ్డి, రామచంద్రారెడ్డి, చివరగా అందరివెళ్ళు బయటపెట్టించిన మేగొలు

నాలుగురోజుల వర్షపాతం

16, 17, 18, 19 తేదులలో కురిసిన కుంభవృష్టి తాలూకాలవారీగా మిల్లీమీటర్లలో యిస్తున్నాము. 25 మిల్లీమీటర్లు ఒక అంగుళం పాకి వదుము.

తాలూకా	16 తేది	17 తేది	18 తేది	19 తేది	మొత్తం
నెల్లూరు	26 5	322. 9	210. 9	30. 2	590. 5
ఆత్మకూరు	18 6	155. 2	57. 2	0. 1	225. 0
రాపూరు	—	280. 2	71. 0	—	351. 2
గూడూరు	43. 0	306. 6	168. 0	—	517. 6
వెంకటగిరి	32. 0	264. 0	83. 0	—	379. 6
సూళ్ళూరుపేట	82. 0	406. 0	44. 4	12. 8	565. 2
కావలి	19. 2	242. 0	115. 0	—	376. 2
కోవూరు	56. 0	210. 0	42. 0	15. 8	323. 8
ఉదయగిరి	—	90. 8	70. 2	—	161. 0

ప్రకటన

నెల్లూరు జిల్లా, గూడూరు టౌన్ కాపురస్తురాలు లేటు మోడి రామయ్య భార్య మోడి మహాలక్ష్మమ్మ యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా-

నా రెండవ కుమారుడైన మోడి చిన పెంచలయ్య ఘమారు నాలుగు సంవత్సరములనాడు, కుటుంబమునుండి రూ 3000 మూడువేలరూపాయల తీసుకొని, కుటుంబ ఆస్తులలో తనకుగల తొమ్మిదవ భాగము హక్కును వదలుకొని పోయినాడు. కాబట్టి కుటుంబ ఆస్తులలో సదరు చిన పెంచలయ్యకు ఎలాటిహక్కున్నూలేదు. కుటుంబ మునకు ఘమారు రూ 9000 లు అప్పులు వున్నవి. కుటుంబ ఆస్తులు యింతవరకు పంపకము కాలేదు. సదరు మోడి చిన పెంచలయ్య కుటుంబ ఆస్తులను అమ్మ చూపినట్లు నాకు తెలియవచ్చినది. సదరు చిన పెంచలయ్యకు కుటుంబ ఆస్తులను అమ్ముటకు ఏలాటిహక్కులేదు. అట్టి అతని వద్ద ఎవరైనా మా కుటుంబ ఆస్తులను కొన్నచో సదరు విక్రయముజగాని, ఆసామానములుగాని చెల్లవని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు,

మోడి మహాలక్ష్మమ్మ (నిశాని)

FOR SALE

100 K. V. Cromton Perkinson Transformer.

—Contact—

A. Srinivasa Reddy,
MadarajaGudur.
Nellore (Tq. & Dt.)

కనుపించుటలేదు

మా అబ్బాయి గండవరపు రమణయ్య 15-10-76 తేది శుక్రవారం నుండి కనుపించుటలేదు. వయస్సు 22 సంవత్సరాలు ఎత్తు 5 అ. ఎరుపురంగు, తప్పిపోయినపుడు గళ్ళలుంగి, స్లాకుషర్టు వేసుకొని వున్నాడు. ఆచూకిగాని, పట్టియిచ్చినవారికి తగిన బహుమతి యిస్తాము.

ఇట్లు,

గండవరపు పోలయ్య
దామరమడుగు
కోవూరు తాలూకా - నెల్లూరు జిల్లా

ఎలక్ట్రిషియన్ కావాలి

డిప్లొమో కలిగి, ట్రాన్స్‌ఫార్మర్, ఎలక్ట్రికల్ మోటార్ల నిర్వహణలో కనీసం ఐదేళ్ళ అనుభవంగలిగి, 40 ఏళ్ళు పైబడిన వయస్సుగల ఎలక్ట్రీషియను కావలెను.

BOX No. 245
C/o. Zamin Ryot - Nellore

"నెల్లూరువారికి సినిమారంగం కలసిరాలేదంటే నేను అంగీకరించను"

-శ్రీ ఎం. ఎస్. రెడ్డి

కౌముదీపిక్చర్స్ అధినేత శ్రీ ఎం. ఎస్. రెడ్డితో ప్రత్యేక గోష్ఠి

★

• జెమిని •

"దురదృష్టవశాత్తు శృంగారాన్ని బూతుగా భావించటానికి మన పరిశ్రమ, మన ప్రేక్షకులు అలవాటు పడిపోయారు. నా దృష్టిలో శృంగారానికి, బూతుకు మధ్య వెయ్యి ఆమడల దూరంవుంది. ఈ రెండూ వేర్వేరు అంశాలు. శృంగారం మనసును ఆహ్లాదపరుస్తుంది. బూతు అన్నది మనిషి మనసును కించపరచి, ప్రేక్షకుని ఆలోచనా స్థాయిని అధఃపాతాళానికి త్రొసివేస్తుంది. ఆ వ్యత్యాసం గమనించకుండా ఒకదానికొకటి అర్థం చేసికోవటం వల్లనే మన చిత్ర ప్రమాణాలు సందేహాస్పదంగా తయారయ్యాయి" అన్నారు కౌముదీ పిక్చర్స్ అధినేత, సహ జకడి, తెలుగు సినిమా పరిశ్రమకు ప్రీతిపాత్రుడు అయిన శ్రీ ఎం. ఎస్. రెడ్డి – యిటీవలనే "జమీన్‌రైతు" జరిపిన ఒక ప్రత్యేక గోష్ఠిలో.

"అంతమాత్రాన నేను సెక్స్‌కు వ్యతిరేకినని ఎవరయినా అనుకుంటే, వారు పొరబాటుపడిన వారవుతారు. 'సెక్స్' అన్నది హద్దుల్లో వున్నంతవరకు ఆమోద జీయమే. అశ్లీలత, అసభ్యతలకు ఆస్కారం లేకుండా ఎట్టాంటి శృంగారభావ వీచికనయినా సొగసుగా, సుకుమారంగా చెప్పగలిగితే, అది దేశద్రోహం, జాతికి హాని కరంకాదు. అటాంటి గోపాలాన్ని అసామాన్యంగా ప్రభావితంగా చేయగలిగిన చలనచిత్రాలను రూపొందించేవారయినా విచక్షణను పాటించితీరాలి. లేకపోతే, వాటి పరిణామాలు దారుణంగా వుంటాయి" అని హెచ్చరించారు కౌముదీ అధినేత.

ఇటీవలనే ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెన్సారింగ్ విధానాలను గురించి వ్యాఖ్యానిస్తూ 'నావరకు నాకు ఆ సమస్యలేదు. ఈ నియమాలన్నీ ఇవ్వాళవచ్చాయి. కాని, పదేళ్ళుగా నేను తీస్తున్న చిత్రాలన్నీ యీ అశ్లీలతకు, అవాంఛనీయమైన అసభ్యతకు అతీతంగా వుంటున్నాయి'– అన్నారాయన సగర్వంగా.

తమకు, తమకున్న నైతిక కట్టుబాట్లకు వెనుకన ఒక్క చిన్నకథ వుందని చెపుతూ, తమ తొలిచిత్రం 'భార్య'లో కొన్ని కారణాలవలన జ్యోతిలక్ష్మి నృత్యం ప్రవేశ పెట్టడం జరిగిందనీ, ఆ చిత్రం విడుదల ఆయ్యాక ఉత్తమాభిరుచిగల ప్రేక్షకుల ధోరణి గమనించాక, వారి భావాలను గుర్తిస్తూ, గౌరవిస్తూ, అట్టాంటి సన్నివేశాన్ని ఇంతవరకు తిరిగి ప్రవేశపెట్టడం జరగలేదని ఆయన పేర్కొన్నారు. 'నా చిత్రాలను తొలిదొల్తగా నా మనస్సులో నేనే సెన్సార్ చేసుకుంటాను అందువల్లనే సెన్సార్ వారికి నా చిత్రాలవలన పెద్ద యిబ్బంది వుండదు' అన్నారాయన తమ చిత్రీకరణ విధానాన్ని స్పష్టీకరిస్తూ!

కౌముది అధినేత శ్రీ మల్లెమాల సుందరరామరెడ్డికి తెలుగు చలనచిత్రసీమలో ఒక అనన్యసామాన్యమైన స్థానం వున్నది. అతి సామాన్యుడుగా సంచరిస్తూ వుండే మేధావి ఆయన.

1966 లో కేవలం అనువాద చిత్రాలతో తన సినీ జీవితాన్ని ప్రారంభించారాయన. 'కన్నెపిల్ల' అనువాద చిత్రం రెడ్డిగారి సినీ జీవితంలో తొలిమెట్టు. ఇప్పటివరకు ఐదు అనువాద చిత్రాలను, తొమ్మిది స్వతస్సిద్ధమైన తెలుగు చిత్రాలను ఆయన నిర్మించారు.

తాము రూపొందించిన ప్రతిఒక్క చిత్రంలోను ఆయన ఒక్కొక్క విలక్షణమైన కొత్తదనం చూపారు. సాంఘికాలు, జానపదాలు, పౌరాణికాలు–అన్నీ తీశారాయన.

ఆయనసంస్థ ఎప్పుడూ బిజీయే. ఒక చిత్రం తయారవుతుంటే, మరోచిత్రానికి ప్లానింగు, మరోమరో చిత్రానికి కథ రెడీ అవుతుంటాయి. తీసిన పద్నాలుగుచిత్రాలు అట్లానే సాగిపోయాయి

ఎం. ఎస్. రెడ్డి విజయయాత్రలో ఒక

—తరువాయి 8 వ పేజీలో



అప్పిచ్చువాడు, వైద్యుడు...!

వైద్యుడు లేనిపూళ్ళో వుండవద్దని సుమతిశతకం చెప్తోంది. నాటువైద్యులు గ్రామాల్లో కొల్లలుగా వున్నారు. కాని వారిమీద ఆధారపడి, జయాపజయాలను దేవునిమీద బాధ్యతపేసి కూచునేరోజులు పోయాయిగదా!

ఇప్పుడు ప్రతిగ్రామంలో శాస్త్రీయ పద్ధతుల్లో వైద్య సౌకర్యాలు కావాలి. అదీ మనలక్ష్యం. మన రాష్ట్రప్రభుత్వం గ్రామీణప్రజలకు వైద్య సౌకర్యాన్ని కల్పించేందుకు యీ యేడు రూ. 105 లక్షలు కేటాయించింది.

మామూలుగా ఆరోగ్య కార్యక్రమంక్రింద చేసే కేటాయింపును రూ. 25 లక్షలనుండి రూ. 100 లక్షలకు పెంచారు.

తాలూకాల్లో కొత్త ఆస్పత్రులు తెరుస్తారు. ఇప్పుడు పనిచేస్తున్నవాటిలో అదనంగా ఆవసరమయ్యే వైద్యపరికరాలు సమకూరుస్తారు.

ఏవ్యాధి ముంచుకొచ్చినా గాబరాపడి పట్టణాలకు పరుగెత్తే అవసరం యికవుండదు. వైద్యసౌకర్యాలులేని గ్రామాల్లో అల్లోపతి, ఆయుర్వేదం తదితర భారతీయ వైద్య విధానాలకుచెందిన గౌరవ వైద్యులను రిక్రూటు చేసేందుకు రూ. 8 లక్షలు కేటాయించారు.

ప్రభుత్వపరంగా ఎంత వ్యయంచేసినా, అన్నితరహాల వైద్యులు సహకరిస్తేనే యీ "వైద్య విప్లవం" సంపూర్ణం అవుతుంది.

సమాచార, పౌరసంబంధశాఖ, హైదరాబాదు.

DIPR 2/76

శివారెడ్డి పద్యాలు

శ్రీనాథజయంతి

చెవులు గిక్కబొడుచు శ్రీనాథకవియన్న
తిక్కనంటె నాకు మ్రొక్కబుద్ధి,
పొంగిపోదునేను పోతన్న పేరెత్త,
వెర్రిపిచ్చ యీడికేమనంటె.

ఏతల్లి గన్నబిడ్డో,
యేతరముకు జెందినోడో యెక్కడివాడో
అతని కెనయగు కవులీ
భూతలమునలేరు అయ్యా పుటకేవేరూ.

కవిసార్వభౌము కైతలు
నవనీతము, యెండుమ్రోళ్ళు
నవలెత్తును, మా
ర్దవమై పాషాణమ్ములు
స్రవియించును, పూర్వజన్మసంస్కారమిదీ

అరిటేనావు ఆంధ్రామవాదంలో,
మొగ్గతేలితివు ముద్దులొలుకు
కావ్యరచనలోన, కవిసార్వభౌమ శ్రీ
నాథ! స్తుతులం వేయిననుతులనీకు.

శ్రీనాథ కవినిగూరిచి
ఏనాడో కొంతవింటి, తెంపరా! నీ
వే నేడు కొంతవినా
వినుగవని యింక వేరవి నక్కర్లా!

ఉద్దండపండితుండవు
ముద్దులు మరపించు అణిముత్యాలనరల్
పద్దాలు నీవి, తెనెలొ
అద్ది రాశీవు, తెలిసి అందరిసొత్తా?

అమరజీవికూడు అత్మకృష్ణార్థమ్ము
నత్కరించెదీవు సభలనెరపి
పండితులను కవుల ప్రతిభయేటు, గొందాక
వలదెనిన్ను ఓయి వైబిరెడ్డి.

వెంకటాచలం విందు

విందుజేసినాడు వెంకటాచలంబాతు
ఎక్కు నమిలిరంజు యేలికలకు
జిల్లనాయకులకు, కొళ్ళు యేటంగోసి
పికరాశి యేడాయేదాజేసి

అందరు గాంధీశిష్యులె
అందరు కాంగ్రేసదొరలె అంతోయింతో
ఎందుకు పీరిలోపీరి?
అందూరము మనకిటెల్ల, అటపొల్టిక్సు!

వారంపీరగలసి పోరాడుకొనుచుంటె
కత్తి డాలబట్టి కలియబడితె
ప్రజకు మేలు, జిల్ల ప్రగతి సాధిస్తుంది
ఒక్కచావె వుభయులొక్కటైతె!

ఆర్టీసి ఆఫీసు

ఆరటిసివారి ఆఫీసు హెడ్ క్లర్కు
బుద్ధిశాలి, ఎంతో పెద్దమానీ
కూర్చిపీటయిచ్చి కూర్చుండ పెడతాడు
కొగిలించుకొను కవుల బోతె!

ఐదుగురకవికి నాకు ఐస్‌క్రీమ్ దయజేసి
ఎంతోకాలమైంది యింతవరకు
ఆసమొహరులేళ్ళ, అదెద్దదేశ్గ్గో
కళ్లదాటబెళ్లో? ఢిల్లిగిల్లి!

మెట్టా రాజగోపాలరెడ్డి

'మెట్టా' పరమపదించెను,
పట్టెను మందమ్ము తోళ్ళపాకెను, ఇదా!
పుట్టించి బ్రహ్మ మనుజుల
మట్టిపాలుచేయు, తేదు మంచీసెడ్డా!

కవి సామ్రాట్

నీగి తనువు విడిచి వేంచేసె సురపద
మ్మాట్టు విశ్వనాథ మహితయశుడు!
కీర్తిందు మీయరాయు గీర్వాణిపికమ్ము
మూగవోయె తెలుగు మధువనమ్ము!

—

జిల్లావార్తలు

(తేవ పేజీకారవ)

వస్త్రాను ఉత్పత్తిశారు. అందులో 6 లక్షల రూపాయలు విరాళిచేసి సద్దను ఎగుమతి చెయ్యడానికి ప్రయత్నాలు జరుగు తున్నాయట.

★ కావలి రోడ్లను బాగుపరచడానికి ఈ సంవత్సరం మునిసిపాలిటీవారు 20 వేల రూపాయలు ఖర్చు చేయబోతున్నారట

-మనజిల్లా ఐ వైసూత్రాల మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ ఈనెల కొవ్వూరు, 13, 14 తేదుల్లో ఉదయగిరి, కావలి తాలూకాల్లో పర్యటించిన సందర్భంలో వెల్లడయిన వార్తాంశాలివి.

13 తేది ఉదయగిరిలో ఇరవైసూత్రాల సమావేశం జరిగింది. బలహీనవర్గాలకివ్వన భూములను సాగులోకి తేవడానికి జిల్లా అధికారులు చేస్తున్న సహాయం, చూపు తున్న శ్రద్ధను మంత్రి మహేంద్రనాథ్ ప్రశంసించారు జిల్లాలో నిర్వహింప బడుతున్న కుటుంబ నియంత్రణ శిబిరాలకు యువకులు, స్వచ్ఛందసేవాసంస్థలు సహాక రించాలని కలెక్టరు శ్రీ సి. అర్జునరావు కోరారు. ఎం పి శ్రీ ఎణ. జనార్ధన రెడ్డి — అవసరమైన ప్రాంతాల్లో వెటర్నరీ ఆసుపత్రులను స్థాపించాలని; ప్రాంతీయావసరాల దృష్ట్యా వాటిని పునర్వ్యవస్థీకరించాలని సూచించారు. ఎమ్మెల్యే-శ్రీ ఎం. నానాదాసు వ్యవసాయ కూలీల కనీసవేతనాలు అమలు కావా లన్నారు కనీసపు వంచేళ్ళనుగూర్చి మాత్రం ఎవరూ ప్రస్తావించరు ప్రస్తా విస్తే సోషలిస్టుగా తమమార్కులు తగ్గి పోతాయని భయం—పాపం! ఎమ్మెల్సీ శ్రీ ఆనం సంజీవరెడ్డి సోమశిల ప్రాజెక్టుకూడా రివ్యూ కమిటీ సమీక్షించాలన్నాడు. ఎమ్మెల్యేలు శ్రీ పి. చెంచురామయ్య, శ్రీ ఓరేపల్లి వెంకటసుబ్బయ్యకూడా చర్చల్లో పాల్గొన్నారు.

14 తేది కావలితాలూకా కలిగిరిలో స్టేట్‌బ్యాంకువారి 16వ శాఖను మంత్రి మహేంద్రనాథ్ ప్రారంభించారు కలెక్టరు శ్రీ అర్జునరావు అధ్యక్షించింది, బలహీనవర్గాలకివ్వన భూములను కొన్నవారిని, లేదా లీజుకు తీసుకొన్నవారిని కఠినంగా శిక్షించ గలమని హెచ్చరించారు. స్టేట్‌బ్యాంకు హైదరాబాదు రీజనల్ మేనేజరు శ్రీ వి. ఆర్. కృష్ణణ, నెల్లూరు బ్రాంచి మేనేజరు శ్రీ ఎ. శ్రీనివాసులు, కప్పరాళ్ళ తిప్ప మాజీ నేరస్థుల జీవనస్థితిగతులను మెరుగుపర్చడానికి ఉద్యమం నడుపుతున్న సంఘ సేవకుడు శ్రీ గోవరాజులవణం తదితరులు ప్రసంగించారు.

కావలి స్టేట్‌బ్యాంకువారు కలిగిరి సహకార సమష్టి వ్యవసాయ సంఘానికి ఐదు జతల ఎద్దులు, బీరనకొల్లు సంఘానికి 12 జతల ఎద్దులు యిచ్చారు. వాటిని మంత్రి చేతులమీదుగా పంచిపెట్టారు. ఆ విగా క పరామాములు వంపకాలు నరేనరి.

తర్వాత కావలిలో మాజీ నేరస్థుల నివాస ప్రాంతం కచేరిమిట్టలో శ్రీ అర్జున రావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి పాల్గొన్నారు. ఎస్. పి. శ్రీ ఎస్. సి. ద్వివేది, శ్రీ గోవరాజులవణం, కావలి మునిసిపల్ కమీషనరు శ్రీ సి. హెచ్. రామసుబ్బారెడ్డి ప్రసంగించారు. శాంతి సంఘం కార్యదర్శి శ్రీ జయపాల్, ఎస్. ఎస్. ఎస్. నిర్వాహకుడు శ్రీ ఎణ. వి. రమణయ్య స్వాగతించారు.

'జవహర్ భారతి' ఆవరణలో ఒక టన్నరలక్షతో నిర్మింపబడిన షెడ్యూల్డు కులాల విద్యార్థుల ప్రభుత్వ హాస్టలును మంత్రి రిబ్బను కత్తిరించారు. శెక్టార్ శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డి. ప్రిన్సిపాల్ శ్రీ ఎం. పట్టాభిరామరెడ్డి స్వాగతించారు; కలెక్టరు శ్రీ అర్జునరావు అధ్యక్షించారు.

వెంకటగిరి బోరింగు

వెంకటగిరిలో బావులకు బోరింగులు వేసే పథకం ఒకటి నెలకొల్పబడింది. దాని పేరు వెంకటగిరి వాటర్ రిసర్చి వర్క్స్ ప్రాజెక్టు దీనికి స్వయం ఉపాధికల్పనా పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షలు యిచ్చిందట-ఋణంగా.

మొన్న 13 తేది మన పాత ఎస్. పి. శ్రీ కె. విజయరామారావు ఈ ప్రాజెక్టును ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ వి తి కె. యాదేంద్ర అధ్యక్షించారు.

ఈ వాటర్ రిసర్చి వర్క్స్ ప్రాజెక్టు వారు రిగ్‌బోరింగ్ కంప్రెషర్‌తో బావుల్లో బోరింగులు వేస్తారు; బోరింగుబావులు తీస్తారు. ఖర్చుకు బిల్లు చార్జి చేస్తారు.

శ్రీలంక నుంచి సూళ్ళూరుపేటకు!

శ్రీలంకనుంచి 64 మంది కాందిశీకులు 14తేది సూళ్ళూరుపేట చేరారు. సూళ్ళూరు పేట తాసిల్దారు శ్రీ సత్యనారాయణవారిని సాదరంగా ఆహ్వానించి, నెమిలిమిట్ట అగ్రహారంలో వారికోసం నిర్మించబడిన పూరి పాకలను వారికిచ్చి ప్రస్తుతావసరాలగ్గాను రు 590 లు యిచ్చారు. డి. ఆర్. ఓ. శ్రీ ఆర్. రామచంద్రపత్రి, వారిని పరామర్శించి, మూడునెలలపాటు చవకధరకు బియ్యం సప్లయి అయ్యే యేర్పాటు చేశారు; నెలరోజుల్లో 32 ఇళ్ళు కట్టించి యివ్వడానికి ప్లాను తయారు చేయించి, కంట్రాక్టర్ను కూడా యేర్పర్చారు.

జన్మస్థలాన్ని, స్వజనాన్ని వదలి, ఆ మమతాను బంధాలను త్రెంచుకొని, దేశం కాని దేశంలో బ్రతకడానికి వచ్చిన వారి పట్ల ఆ మాత్రం సానుభూతి చూపడం మనధర్మంకదా.

పంచాంగం

కార్తీకమాసము

అక్టోబరు 24 తేది మొదలు నవంబరు 21 తేదివరకు కార్తీకమాసము.

వృష్ట్యర్ఘ్యరిష్టం

ఇందు అనావృష్టి యోగమున్ననూ గాలితోకూడిన వర్షహేతువ యుండును. ధరలధికం. దేశ, కాల, పాత్ర ఇక్కట్లు.

నిర్దుష్ట ముహూర్తం

అక్టోబరు 27, 29 తేదీలు గృహనిర్మాణ దేవాలయారంభ, దేవతాప్రతిష్ఠ, వైవాహికాది శుభకర్మలకు నిర్దుష్టముహూర్తమ్.

స్వాతికార్తె

అక్టోబరు 23 తేది రాత్రి 7 గంటలకు స్వాతికార్తె ప్రవేశం.

సూర్యగ్రహణం కనుపించదు

23-10-76 తేది సూర్యగ్రహణము కనపించదు.

అక్టోబరు తిథులు

23 శని	అమావాశ్య	ఉ	10-57గం.వ.
24 ఆది	కార్తీక శుద్ధ పాడ్యమి	ఉ.	9-35గం.వ.
25 సోమ	విదియ	ఉ	6-09 ,,
	తదియ	రా.	3-45 ,,
26 మంగళ	చవితి	రా.	1-39 ,,
27 బుధ	పంచమి	రా.	11-38 ,,
28 గురు	షష్ఠి	రా.	9-59 ,,
29 శుక్ర	సప్తమి	రా.	8-42 ,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

సిద్ధీపురం కృతజ్ఞత

బుచ్చి సిండికేట్‌బ్యాంకు సిద్ధీపురం, గాంధీ జనపదము గ్రామాలను దత్తత తీసుకొని; రైతులకు సకాలంలో అప్పు సప్ప ఇస్తూందని; సన్నజనానికి జీవనోపాధి కల్పించేందుకు పాడి బర్రెలు కొను గోలు పగ్గాలకు ఋణాలు మంజూరు చేస్తూందని; రైతులు పంటకాలంలో ఇతరుల దయాధర్మాలమీద ఆధారపడవలసిన గతి తప్పి పోయిగా వున్నారని; తీసుకొన్న అప్పులు సక్రమంగా చెల్లిస్తున్నారని; తమను ఇంతగాఆదుకొంటున్న బుచ్చి సిండికేట్ బ్యాంకు అధికారులకు కృతజ్ఞత తెలియ చేస్తున్నామని సిద్ధీపురం రైతులు వ్రాస్తున్నారు. బుచ్చి సిండికేట్ బ్యాంకును మేమూ అభినందిస్తున్నాము.

కోవూరు తాలూకాలో మాజీమంత్రి

మాజీమంత్రి, గిరిజన సంక్షేమ లెజిస్లేచర్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కె భీమారావు 5తేది కోవూరు తాలూకా సిద్ధీపురం, రామచంద్రపురం, ఎల్లాయపాలెం, లాల్‌బహదూర్‌శాస్త్రినగర్ వగైరా గ్రామాలు పర్యటించారు. సిద్ధీపురంలో గిరిజనులకు ఇళ్ళస్థలాలపట్టాలు, పాడిబర్రెలు పంచిపెట్టారు కలెక్టరు శ్రీ సి. అర్జునరావు సభను అధ్యక్షించారు; జిల్లాలోని హరిజనుల సంక్షేమానికి 25 లక్షలతో ఒక బృహత్పథకం ప్రవేశపెట్టబోతున్నామన్నారు. సిద్ధీపురం కాలనీ జనకుడు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య ఆ కాలనీ రెండు దశాబ్దాల చరిత్రను వివరించారు.

సర్పంచ్ శ్రీ డి. రమణారెడ్డి స్వాగతించారు. గిరిజననాయకుడు శ్రీ వి. లక్ష్మీనారాయణ ఎలక్ట్రిసిటీ శాఖకు కాలనీవాసులు రు 24,000ల బకాయిని రైటాఫ్ చేయాలని కోరారు. ఎం. ఎల్. ఎ. శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డికూడా ప్రసంగించారు.

భీమారావుగారు రామచంద్రపురం లిఫ్టు ఇరిగేషన్ పథకాన్ని చూచారు. స్వర్గీయ బెజవాడ రామచంద్రారెడ్డిగారి నామాంకితంగా ఏర్పడిన ఈ పథకంక్రింద గిరిజనుల 155 ఎకరాలు సస్యశ్యామలం కాగలవని శ్రీ బెజవాడ దశరథరామరెడ్డి తెలియచేశారు.

ఎల్లాయపాలెంలో గిరిజనుల భూములను చూచి, శాస్త్రినగర్‌లో ఇటీపట్టాలు పంచిపెట్టారు. తర్వాత విడవలూరు గిరిజన కాలనీ చూచారు. స్కూలు షెడ్డు కట్టుకో డానికి వెయ్యిరూపాలు మంజూరుచేశారు కలెక్టరు; ఇంటికి రెండురూపాయల వంతున యిమ్మన్నారు.

భీమారావుగారితో గిరిజన సంక్షేమ మండలి సభ్యులుకూడా వచ్చారు.

నెల్లూరు బిట్ 2 లోని వెంకటేశ్వరపురంలో 10 వేల రూపాయలతో నిర్మించబడిన పాఠశాలా భవనాన్ని 6 తేది సాయంత్రం భీమారావుగారు ప్రారంభించారు. స్టేట్‌బ్యాంకు టౌన్‌బ్రాంచ్ వారు వందమందికి పాడిబర్రెలకుగాను ఇచ్చిన అప్పులను పంచిపెట్టారు. శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి అధ్యక్షించారు.

గిరిజన సంక్షేమ మండలి సభ్యుడు, ఎమ్మెల్సీ శ్రీ పి రామబ్రహ్మం జిల్లాలో గిరిజనులకు మరొక దళిజా స్కూళ్ళు వుండాలన్నారు. వరొక సభ్యుడు, శ్రీ బి వెంకటేశ్వర్లు, స్టేట్‌బ్యాంకు ఏజంటు శ్రీ ఎ. శ్రీనివాసులు, కలెక్టరు శ్రీ సి. అర్జునరావు వగైరాలు ప్రసంగించారు.

అక్కడి సహకార సమష్టి వ్యవసాయ క్షేత్రాన్నికూడా భీమారావు తదితరులు చూచారు.

6తేది భీమారావు బృందం జిందుకూరుపేట వెళ్ళి గిరిజన స్త్రీలకు స్టేట్‌బ్యాంకు వారి అప్పులు పంచిపెట్టారు; బాలికల హాస్టళ్ళు చూచారు అక్కడిసభలో డి. ఆర్. ఓ శ్రీ ఆర్. రామచంద్ర, జిందుకూరుపేట స్టేట్‌బ్యాంకు మేనేజరు శ్రీ కె. వెంకటేశ్వరరావు ఉపన్యసించారు. జిల్లా స్త్రీ సంక్షేమ శాఖాధికారిణి శ్రీమతి ము. తాజ్‌బేగం స్వాగతించింది; సర్పంచ్ శ్రీ కె మురహరిరావు వందనాలు చెల్లించారు.

జవహర్‌భారతి జాతీయ సేవ

కావలి జవహర్‌భారతి ఎన్. ఎస్. ఎస్. విద్యార్థులు 65 మంది తాళ్ళపాలెంలో హరిజనులకు కేటాయించబడిన 70 ఎకరాల అటవీ ప్రదేశాన్ని చదునుచేసి, వ్యవసాయ యోగ్యం చేశారు. 4 తేదినుంచి 8 తేదివారా జరిగిన ఈ క్యాంపుకు మదర్ తెరెసా పేరు, శిబిరానికి సర్ మార్టిమర్ కింగ్ పేరు పెట్టారు. శ్రీ ఆర్. ఎల్. రెడ్డి ఈ సేవాపథకానికి ప్రారంభోత్సవం జరిపారు.

కావలి ఆర్. డి. ఓ శ్రీ సి.వసంత్ రెడ్డి, డాక్టర్ బొమ్మా జితేంద్ర, ఎన్. ఎస్. ఎస్. నిర్వాహకుడు శ్రీ ఎణ. వి. రమణయ్య ఉపన్యసించారు.

చివరిరోజున కావలి పౌరసంబంధ శాఖ యువ శ్రీ వై వి. రత్నం అధ్యక్షించిన సభలో సిస్టర్‌మేరీ ఫ్రాన్సిస్ విద్యార్థులకు సర్టిఫికేట్లు యిచ్చింది. బి డి ఓ శ్రీ ఎం యానాది విద్యార్థుల సేవాశిబిరాన్ని కొనియాడారు.

గండవరగోశంగావుండిన 70 ఎకరాలను విద్యార్థులు దక్కగా తయారుచేశారు. వారి శ్రమసౌందర్యాన్ని చూచి మట్టుపట్టు గ్రామస్థులు మురిసిపోయారట. ఎన్. ఎస్. ఎస్. విద్యార్థులను మంచి మార్గానికి మళ్ళిస్తుంది. ఆ సంస్థలో సభ్యులుగా విద్యార్థులందర్నీ చేర్చుకోవడం మంచిదికదా!

In the Court of the Subordinate Judge ONGOLE

E P No 44 of 1975

O S No 26 of 1972

Between:

M/s. State Bank of India, a Statutory Corporation incorporated in India, under the State Bank of India Act. 1955, represented by its agent at Addanki Branch, Addanki.

—Decree Holder (Plaintiff)

And:

1) M/s. Vijaya Lakshmi Timber Depot, Addanki, represented by its sole proprietor Gunji China Venkateswarlu, son of Subbaiah, aged 45, Vadde, Timber merchant, Addanki D. M. C. Addanki.

—Judgement Debtors (Defendants)

2) Official Receiver, Ongole.

The immovable property of the Judgement debtor described in the schedule here under will be sold in public auction in the above Court premises after 10 A. M. on 1—11—1976 and the bidders who are willing may participate.

SCHEDULE

Item No 1: Narasaraopet District Registration (now Prakasam Dist. Regards) Addanki Sub-Registration North Addanki Village:— S. No 2266/1-A 2A Extent Ac. 0.63 1/2 cents out of Ac. 2-12 cents and S. No. 2267 Extent Ac. 0-07 cents out of Ac. 4-96 cents (Total Ac. 0.70 1/2 cents) being single plot, bounded on:

East: Chaviti Magili of Kunchal Atchaiah etc, South: Chaviti Magili of Narra Subbarayudu etc, West: Chaviti Magili of Polamraju Venkata Subba Rao, Venkata rangam etc, North: Chaviti Magili of Ravuri Venkata Subbamma etc, and at present bounded on:

East: Chaviti Magili of Kunchala Atchaiah etc, South: Chaviti Magili of Burra Subbarayudu, etc, West: Chaviti Magili of Bodempudi Venkaiah etc, North: Chaviti Magili of Ravuri Bhushaiah, Subbiah etc. etc

Decree Holder's Value Rs. 3,000.

Amin's Value Rs. 3,000.

Item No 2: Narasaraopet District Registration- Addanki Sub-Registration North Addanki Village: S. No. 1096/A extent Ac. 0-10 1/2 cents out of Ac. 7.69 cents with two tiled houses, super structures etc., etc.there on: bounded on:-

East: Own stone wall in between the property of Nadimpalli Narasimham etc. and this property. South: Wall to be constructed between the sites of Gunji Peda Kotaiah and the defendant herein West: Panchayat Road. North: Wall to be constructed between the sites of Gunji Tirupataiah and the defendant herein

Decree Holder's Value Rs. 5,000.

Amin's Value: Rs. 5,000.

—B. R. PRABHAKAR,
Advocate for D. Hr.

ఖాళీస్థలం అమ్మకం

నెల్లూరు కో ఆపరేటివ్ బ్యాంకు ఎదురుగా వున్న ఇంటిలో సుమారు 60 అంకణముల ఖాళీస్థలం, అందులోని సుమారు 10 అంకణముల పెంకటింటితోసహా అమ్మబడును.

ముత్తరాజు మురళీసుబ్బారావు
కో ఆపరేటివ్ బ్యాంకు ఎదురుగా
పార్వతి ప్రెస్ ప్రక్కన
ట్రంకురోడ్డు — నెల్లూరు.

నెల్లూరు ప్రి. డి. ము. కోర్టులో

E P 47/75 O S 130/60

నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ —పిటీషనరు
2. ముల్లా మొహమ్మద్ ఖాదర్ మొహిద్దీన్ —రెస్పాండెంటు

ఈనెంబరు డిక్రీదారుకిగాను రెస్పాండెంటు తాలూకు నెల్లూరు, పట్టానెం 1474/27 నెం దాఖలా మాగాణిభూమి యె 0-33 సెంట్లు పై కోర్టువద్ద తే 8-11-76 ది యేలము వేయుదురు.

డిక్రీదారు విలువ : రూ 2000-00
అమీనా విలువ : రూ 3000-00
—మేనకూరు మోహనరావు
పిటీషనరు అడ్వకేటు

ఎం. ఎస్. రెడ్డి (శివపేటికోరవ)

గగూఢ రహస్యంవుంది. తన సంస్థకు సంబంధించి వనులన్నీ తానే స్వయంగా చూసుకొనగల సమర్థుడు, మేధావి అయిన తనకు విశేషంగా ప్రవేశంవున్న రవనావ్యాసంగం మాత్రమేగాదు, యితరవిన్నవిన్న వనులకూడా దగ్గరుండి చేయించటం, చేయించుకోవటం అయనకు రివాజు. అకారణంవల్లనే అయన తమ సంస్థకు సంబంధించిన పెద్దవారందరిలో పెద్దవాడుగా, చిన్నవారందరిలో సామాన్యుడుగా మసలుకొంటూ, నలుగురితోను అత్మీయతతోపాటు, చక్కని వ్యక్తిత్వం కూడా అనతికాలంలో పెంపొందించుకొనగలిగారు.

మంత్రాలకు చింతకాయలు రాలుతాయా? అశయాలతో వ్యాపారం సాధ్యం అవుతుందా? కౌముదీసంస్థ అదినేత తన అశయాలకు కట్టుబడి వుండటంవల్ల అర్థికంగా నష్టపోలేదా? –అన్న ప్రశ్నలకు అ మనిషి జవాబు చెపుతూ, తాను నిర్మించిన చిత్రాలు అర్థికంగా విజయం సాధించలేదన్న అపప్రధను ఖండించారు:

"అశయాలున్నాయి, దానికి బతగా నా నిర్వ్యాజమైన చిత్తశుద్ధిగల కృషివుంది. నా అంచనా ప్రకారం ఏకాగ్రతగల ఏ కృషీ అపజయం పొందదు. నా చిత్రాలకు కోట్లు రాకపోవచ్చు. కాని, ఆర్థికంగా అవి ఎప్పుడూ దెబ్బతినలేదు. పరిమితమైన వ్యాపారికత, అపరిమితమైన క్రమశిక్షణతో నా చిత్రనిర్మాణం కొనసాగుతుంది గనుకనే పరిస్థితి ఎప్పుడూ నా చెయ్యి దిందిపోదు. నా పెట్టుబడులకు ఎప్పుడూ వష్టంరాదు, రాలేదు. నా అభిరుచులకు, నా అశయాలకు అనుగుణంగా, సభ్యతా సంస్కారాలకు ప్రతిబింబాలుగా తీసిన చిత్రాలు నాకెప్పుడూ మనస్సుకు తృప్తినియిస్తూనే వున్నాయి. అంతకంటే నాకేం కావాలి?" అంటారాయన.

'వరుసగా పద్నాలుగు చిత్రాలు నిర్మించటమే నేనర్థికంగా నష్టపోలేదనటానికి ప్రత్యక్షనిదర్శనం' అని వక్కాణిస్తూ, అవే అశయాలతో, తొణకని ఆత్మవిశ్వాసంతో, అదందలమైన ఏకాగ్రతతో మున్ముందుకూడా నా యీ పవిత్రమైన వలనచిత్ర నిర్మాణానికి నా మనస్సును, మేధస్సును అంకితం చేస్తాను' అని మళ్ళీ మళ్ళీ ఉద్ఘాటించారు.

'జీవితచైత్ర' అడిపిన గోష్ఠిలో ఎన్నో విషయాలు ప్రస్తావనకు వచ్చాయి. ఉదాహరణకు నెల్లూరీయులు ఎందరు సినీరంగంలో రాణించారు? అసలు నెల్లూరివారికి సినిమా వ్యాపారం కలిసిరాలేదా? అన్న అంశాన్నికూడా ఆయన సోదాహరణంగా చర్చించారు.

'నెల్లూరి వారికి సినిమారంగం కలిసిరాలేదంటే నేను అంగీకరించను. తెలుగు సినిమా చరిత్రలో నెల్లూరు వారికి చక్కని స్థానం వున్నది. ఉదాహరణకు, ఆంధ్రుల అనన్యసామాన్యుడైన నటుడుగా ఆరాధించబడుతున్న శ్రీ అక్కినేనిని తెలుగు తెరకు పరిచయంచేసిన మనత నెల్లూరీయుడైన మంతెన సాల బలరామయ్యగారిదేగదా! ఈనాటి వ్యాపకార వాణిశ్రీ పుట్టినిల్లు నెల్లూరే. తెలుగు సినిమా కలెక్షన్లలో కొత్త రికార్డు సృష్టించిన 'లవకుశ' నిర్మాత శ్రీ శంకరరెడ్డి, చలనచిత్ర పితామహుడు శ్రీ పి. పుల్లయ్య, వ్యాపక రచయిత శ్రీ ఆత్రేయ, ఈనాటి ప్రముఖ గాయకుడు శ్రీ ఎస్. పి బాలసుబ్రహ్మణ్యం, ఇంతవరకు 14 చిత్రాలు నిర్మించిన నేను నెల్లూరి విద్దలమే.ఇక నెల్లూరికి తక్కువయిందేమిటి?' అని ఎదురు ప్రశ్నవేశారు శ్రీ ఎం. ఎస్. రెడ్డి.

సినిమారంగంలో కొద్దిపాటి నిర్మాతగా అనుభవం వున్నవారుకూడా అకస్మాత్తుగా దర్శకులై తమ తమ చిత్రాలకు తామే దర్శకత్వం వహించుకొన్న సందర్భాలు చాలావున్నాయి కాని, శ్రీ మల్లెమాల మాత్రం యితరులగ, పదేళ్ళ నిర్విరామకృషితో, విశేషమైన సాంకేతిక పరిజ్ఞానంతో, పద్నాలుగు చిత్రాలు తీసినా, యిప్పటికీ దర్శకత్వం వైపు తన ధ్యాస పోనియ్యలేదు.

అందుకు కారణం చెపుతూ, 'ఇప్పటికీ రచయితగా, నిర్మాతగా రెండు ముఖ్యమైన బాధ్యతలు మోస్తూ, ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఈ రెండింట్లో ఏదీ తక్కువ కాదు. మెళకువతో చేయవలసిన పనులే రెండూ. వీటితోపాటు కొత్తగా దర్శకత్వం బాధ్యత చేపడ్తే, యీ రెండు వ్యాపకాలకు యింతటి న్యాయం చేకూర్చలేమోనని ఒక భయం. దర్శకత్వం చేయాలన్న జిజ్ఞాస వున్నా, యింతవరకు ఆ టోలికి పోకపోవటానికి యిదే కారణం. కాని చేవు అన్నది నా దృష్టిలో మిగుల ఆకర్షణకరమైనది. నా అభిరుచులకు అశయాలకు అనుగుణంగా నిజంగా తెలుగుదాది, తెలుగుప్రజ గర్వించే ఒక మహత్తరమైన సందేశాత్మకమైన చిత్రాన్ని నిర్మించి, స్వయంగా దర్శకత్వం వహించి నాదిరకాలవు బంగారుకలను వాస్తవంగా తీర్చిదిద్దుకుంటాను' అంటారు-శ్రీ ఎం. ఎస్. రెడ్డి. సృజనాత్మకమైన కళాకారునిలోవుండే నిజమైన కళాతృష్ణ కౌముదీ అధినేత మాటల్లో మిం విశేషంగా స్పష్టంగా గోచరించింది.

శ్రీ ఎం ఎస్ రెడ్డి నిర్మిస్తున్న తాజా చిత్రం 'ముత్యాలపల్లకి' తానే కథకుడై, రచయిత్రై, పాటలకర్తయి కౌముదీ సంస్థ అధ్యక్షానం నిర్మిస్తున్న యీ చిత్రం షూటింగు ముగిసింది. నవంబరు, డిసెంబరు నెల్లో విడుదలకు సిద్ధం అవుతుంది.

జయసుధ, జగ్గయ్య, నారాయణరావు, రోజారమణి, రాజబాబు, రమాప్రభ ప్రభృతులు నటించే యీ చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వి. బి. ప్రసాద్ 'నీడలేని ఆడది' మొదలు, నిన్నటి 'ఆరాధన'వరకు ఎన్నో హిట్ చిత్రాలను అందించిన యువ దర్శకుడు ప్రసాద్ 'ముత్యాలపల్లకి'లో తన భావపరిజ్ఞానాన్ని మందిముత్యాలనలై పొదిగివారని రషెస్ చూసినవారి అభిప్రాయం. సత్యం సంగీత దర్శకత్వం కూడా ఒక విశేషాకర్షణగా రూపొందిన చిత్రం యిది. జరిగిన చివరి షెడ్యూలులో రాజమండ్రి, తదితర పరిసరాల్లో మూడు పాటల చిత్రీకరణతో షూటింగ్ పూర్తయింది.

అందులో ఒకపాట-సరిగమలే సాహిత్యంగా రూపొందిన రాగపంచమి. అందులో పదబంధనంలేదు, కాని రాగబంధనంవున్నది.

రెండవది సుప్రభాతవేళతో నాయిక పాడిన–

"తెల్లవారకముందె పల్లెలేచింది,
తనవారందరిని తట్టిలేపింది
అదమరచి నిద్రపోతున్న తారకోడి
అదిరిపడి మేల్కొంది,
అదేపనిగ కూసింది
తెల్లవారకముందె పల్లెలేచింది"

పాటను చిత్రీకరించారు.

అట్లాగే కొత్తపంథాలో రూపొందిన ఒక చక్కని యుగళగీతం–

"సన్నజాజికి గున్నమామికి
పెళ్లికుదిరింది
మాటమంతిలేని మేనువు పాటపాడింది
పూచేవసంతాలు మాకళ్ళలో
పూసే తలంబ్రాలు మాపెళ్ళిలో
దిరుకొమ్మ, దిరుగెమ్మ పేరంటానికి
రారమ్మా"–

నాయికానాయకులపై చిత్రీకరించటం జరిగింది. ఈ సాహిత్యానికి కర్త – శ్రీ పల్లెలమాల అని చేశేచెప్పాలా?

'ముత్యాలపల్లకి' పూర్తయింది.

మరో రెండు కథలు శ్రీ పల్లెకూల మస్తిష్కంలో సిద్ధంగా వున్నాయి. ఈ రెండిట్లో ఒకదానికి శోభకాబాబు కథానాయకుడు. జనవరి ప్రాంతంలో ఆరంభమయ్యే చిత్రం.

ఈలోగా చిన్నచిన్న తారలతో మరో చిత్రం తయారవుతుంది

చిన్నా, పెద్దా – అందరు తారలతోను చిత్రాలు నిర్మించే వ్యక్తి ఎం. ఎస్. రెడ్డి. "నాకు అందరూ సమానులే. నాకు అట్లాంటి రాజకీయాలేవు. నా పూహకు అందిన చక్కని కథను వ్రాసుకుంటాను. ఆ కథకు సరిపడే ఆర్టిస్టులను ఎన్నిక చేసుకుంటాను. అంతేకాని, ఆర్టిస్టులను చేడీ చేసుకొని కథకోసం గాలించను" అన్నారాయన "జీవితచైత్ర" ఇంటర్వ్యూను ముగిస్తూ! ——

దీపావళి శుభాకాంక్షలు



భాగ్యనగరంలో దిన దిన ప్రవర్ధమానమవుతూ, అనతికాలంలోనే
మీ హృదయాల్లో చెరగనిముద్ర వేసుకొన్న

నెల్లూరీయుల హోటల్

శ్రీ బృందావన్ హోటల్

ఫోన్: 44581 (8 లైన్లు)

స్టేషన్‌రోడ్డు - నాంపల్లి

హైదరాబాదు-500001.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A P.)